సూర్య
17 వ వసంతంలోకి
ఎన్టీఆర్ - కృష్ణా
శుక్రవారం 03 మే 2024 పేజీలు 8

## పెద్దఆవుటపల్లిలో హెూమ్ ఓటింగ్ పరిశీలించిన జిల్లా కలెక్టర్

గన్నవరం, మే 2, మేజర్ న్యూస్: జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గురువారం గన్నవరం నియోజకవర్గంలో హెూం ఓటింగ్ నిర్వహణ తీరు పరిశీలించారు. తొలుత కలెక్టర్ పెద్ద ఆవుటపల్లిలో 85 ప్లస్ ఓటర్ ఎర్రం శెట్టి



అన సూర్యావతి ఇంటి వద్ద హెూమ్ ఓటింగ్ బృందం నిర్వహిస్తున్న హెూం ఓటింగ్ పరిశీలించారు. ఎన్నికల నిబంధనల మేరకు ఓటరు డిక్లరేషన్ తీసుకోవాలని, బ్యాలెట్ నెంబర్, వోటర్ సీరియల్ కరెక్ట్ గా వేయాలని, సీక్రసీ ఆఫ్ ఓటింగ్ తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం 85 ప్లస్ వయస్సు గలవారు దివ్యాంగులు, పోలింగ్ బూత్ కు వచ్చి ఓటు వేయలేని స్థితిలో ఉన్నవారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించిందని, ఈ సౌకర్యాన్ని వారు సక్రమంగా వినియోగించుకునేలా హెూం ఓటింగ్ బృందాలు కృషి చేయాల తరువాయి 2లో..

బాలసౌరి, బుద్ధప్రసాద్ల విజయం కోరుతూ

## చల్లపల్లిలో ముమ్మర ప్రచారం

చల్లపల్లి మేజర్ న్యూస్, మే 2 : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, ప్రజల సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణ టీడీపీ, జనసేన బీజేపీ కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ప్రవాస భారతీయులు, అవనిగడ్డ నియోజకవర్గ కూటమి అభ్యర్థి



మండలి బుద్ధప్రసాద్ అల్లుడు కనపర్తి అవనీంద్ర అన్నారు. కూటమి అభ్యర్థులు వల్లభనేని బాలసౌరి, మండలి బుద్ధప్రసాద్ల విజయం కోరుతూ చల్లపల్లిలో ముమ్మరంగా ప్రచారం జరుగుతోంది.గురువారం సాయంత్రం ప్రచారంలో కనపర్తి అవనీంద్ర పాల్గొని టీడీపీ నేతలతో కలిసి ఇంటింటికీ, దుకాణాలకు వెళ్లి ప్రచారం చేశారు. గాజు గ్లాసు గుర్తుపైనే ఓట్లు వేసి బాలసౌరి, బుద్ధప్రసాద్లకు భారీ విజయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. బీసీలకు, మైనార్టీలకు 50 సంవత్సరాలకే ఫించన్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, ఫించన్ రూ.నాలుగు వేలకు పెంపు, మెగా డీఎస్సీపైనే తొలి సంతకం తదితర ఉమ్మడి మ్యానిఫెస్టో అమలుకు కూటమి ప్రభుత్వం రావాలన్నారు. పోస్టాఫీసు బజారు, రాజ్యలక్ష్మి హాస్పటల్ బజారు, మెయిన్ సెంటరు, కమ్యూనిస్టు బజారు తదితర ప్రాంతాల్లో ప్రచారం జరిగింది. ప్రజాప్రతినిధులు, టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు. చల్లపల్లిలో ప్రచారానికి ప్రజల నుంచీ విశేష స్పందన లభిస్తోంది.చల్లపల్లితోపాటు లక్ష్మీపురం, పాగోలు, పురిటిగడ్డ తదితర ప్రాంతాల్లో కూటమి అభ్యర్థుల విజయం కోసం ఆయా పార్టీల నేతలు ప్రచారం నిర్వహించారు.

పేదలకు సాయం చేస్తుంటే

## పెత్తందారులు తట్టుకోలేకపోతున్నారు

- 36వ రోజుకు చేరుకున్న ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారం
- ఈ 59 నెలల కాలంలో ఎప్పుడు చూడని పథకాలు తీసుకువచ్చాం
- పతి పేదవాడి బతుకులు మార్చాలని సీఎం జగన్ అడుగులు వేస్తున్నారు
- చంద్రబాబు నాయుడు పచ్చి మోసగాడని ప్రజలందరూ చెబుతున్న పరిస్థితి

గుడివాడ రూరల్ 02 : ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారం 36వ రోజుకు చేరుకుంది. గుడివాడ రూరల్ మండలంలో ఎమ్మెల్యే నాని గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయం మండలంలోని రామనపూడి, చిరిచింతల, నూజెళ్ళ గ్రామాలు....సాయంత్రం చిన్న ఎరుకపాడు, బిళ్లపాడు గ్రామాల్లో ఎమ్మెల్యే కొడాలి నాని విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామ గ్రామాన వైఎస్ఆర్సిపి శ్రేణులు.... గ్రామస్థులు ఎమ్మెల్యే నానీకు ఘన స్వాగతం పలికారు. ప్రతి గ్రామంలో వందలాది మంది తరలివచ్చి ఎమ్మెల్యే కొడాలి నాని ను పూల వర్షంతో నడిపించారు. మీ ఊరికి మంచి జరిగితేనే జగనన్నను ఆశీర్వదించండి.. మా పాలనలో మార్పు కనపడితే మద్దతు ఇవ్వండని ప్రజానీకానికి ఎమ్మెల్యే నాని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో భాగంగా గ్రామాల్లోని వివిధ వర్గాల ప్రజలతో మమేకమవుతూ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తు పైన నొక్కాలంటూ ప్రజానీకాన్ని అభ్యర్థిస్తూ ఎమ్మెల్యే కొడాలి నాని తన ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సాయం చేస్తుంటే పెత్తందారులు తట్టుకోలేకపోతున్నారన్నారు.

ఒక మాట ఇస్తే మాట మీద నిలబడే వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని,చంద్రబాబు నాయుడు పచ్చి మోసగాడు అని ప్రజలందరూ చెబుతున్న పరిస్థితి ఉందన్నారు. చంద్రబాబు నాయుడు చెప్పేవన్నీ అబద్ధాలేనని ఆయన అన్నారు. వైయస్ఆర్సీపీ బ్రహ్మాండమైన మెజార్టీతో మళ్ళీ గెలవబోతోందని నాని స్పష్టం చేశారు.మన రాష్ట్రంలో తెల్లరేషన్ కార్డు దారులు కోటీ 40 లక్షలు ఉన్నారని..



పేదలందరికీ పథకాలు అందాలా వద్దా అంటూ కొడాలి నాని అన్నారు. చరిత్రలో ఎప్పుడు జరగని విధంగా.. పిల్లల చదువు కోసం అనేక పథకాలు సీఎం జగన్ ప్రవేశపెట్టారన్నారు . పిల్లల చదువుల కోసం అమ్మ ఒడి పథకం తీసుకువచ్చింది ఎవరు, గోరుముద్ద, విద్యా కానుక, విద్యా దీవెన వంటి పథకాలు అందుబాటులో తీసుకు వచ్చింది సీఎం జగన్ ప్రభుత్వంలో కాదా అని కొడాలి నాని అన్నారు. అక్కా చెల్లెమ్మల సాధికారత కోసం సున్న వడ్డీ చేయూత, అమ్మఒడి, కాపు నేస్తం, ఇళ్ల పట్టాలు, ఈబీసీ నేస్తం, అనేక కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వంలో ఎప్పుడు జరగని తరువాయి 2లో..

రానున్న రోజులలో

## ప్రజలకు మేలు జరుగుతుంది

### బోండా ఉమామహేశ్వరరావు

విజయవాడ సెంట్రల్ , మేజర్ న్యూస్: సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని 32వ డివిజన్ అయోధ్య నగర్ ఆర్చి నుండి రామలింగేశ్వర నగర్ వరకు జనసేన భారతీయ జనతా పార్టీలు బలపరిచిన తెలుగుదేశం పార్టీ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు రోడ్ షో ద్వారా ఈ ఎన్నికల ప్రచార రోడ్ షో ను నిర్వహించారు.ఈ సందర్భంగా బోండా ఉమ మాట్లాడుతూ గత



తెలుగుదేశం పార్టీ ఈ సెంట్రల్ నియోజకవర్గంలో తాను అధికారంలో ఉండగా జరిగిన అభివృద్దే తప్ప ఈ వైసిపి పాలన లో ఒక్కశాతం కూడా పనులు ముందుకు సాగ లేదు అని,చంద్రబాబునాయుడు అనుభవమున్న వ్యక్తి,పవన్ కళ్యాణ్ నిబద్దత కలిగిన వ్యక్తి వీరిరువురి కలయిక రానున్న రోజులలో ప్రజలకు మేలు చేయబోతుంది ,జనసేన తెలుగుదేశం కలయికతో వైసీపీ పార్టీ నేతలకు గుండెల్లో దడ మొదలయ్యింది అన్నారు.దీనికి తోడు ఎప్పుడు కూడా గత ప్రభుత్వాలు ఏవి కనీవినీ ఎరుగని రీతిలో కరెంటు చార్జీలు, ఇంటి పన్ను ,నీటి పన్ను, అలాగే ఎప్పుడు కలలో కూడా ఊహించలేనటువంటి చెత్త మీద పన్నేసినటువంటి ఈ ప్రభుత్వం ప్రజలపై మరింత భారాన్ని మోపి పసి పిల్లలు తాగే పాల మీద లీటరుకు ?20 రూపాయలు పైనే పెంచారనితెలిపారు.తెలుగుదేశం పార్టీ కి మాత్రమే సంపద పెంచడం అభివృద్ధి చేయడం తెలుసు సంక్షేమం-అభివృద్ధి సమపాళ్లలో అమలు చేసి పేదల్ని ధనికులుగా చేయగల సత్తా ఒక్క నారా చంద్రబాబుకి మాత్రమే ఉందని ప్రజాభిప్రాయం కూడా అదే అన్నారు. నవరత్నాలపై జగన్ రెడ్డి చెప్పిన గొప్పలన్నీ ఆచరణలో నీటి మూటలుగా మిగిలిపోయాయి తరువాయి 2లో..

టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా

## నూకానమ్మ

7లో..



## చంద్రబాబు పేదలకు చేసింది ఏమీ లేదు

**-ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు**
**-హారతులు ,ప్రేమాభిమానాలు, మద్దతు పలికిన మహిళలు, గ్రామస్తులు, రైతులు**

కంచికచర్ల మే 2 మేజర్ న్యూస్ చంద్రబాబు నువ్వు పేదలకు చేసిన మంచి ఏమిటోఒకటి చెప్పు ? సమాధానం అడిగితే



జగన్ ను తిట్టడమే టిడిపి నేతల పని అని నందిగామ నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మొండితోక జగన్ మోహన్ రావు ఎద్దేవా చేశారు గురువారం సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మండలంలోని వేములపల్లి,యస్. అమరవరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం మొండితోక నిర్వహించారు. హారతులతో మహిళలు స్వాగతం పలికి ,గ్రామస్తులు ప్రేమాభిమానాలు కురిపించి,రైతులు తరువాయి 2లో..

## (మొదటిపేజీ తరువాయి)
## పెత్తందారులు తట్టుకోలేకపోతున్నారు

విధంగా జగన్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు లేని విధంగా స్వయం ఉపాధికి జగనన్న ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఈ 59 నెలల కాలంలో ఎప్పుడు చూడని పథకాలు తీసుకువచ్చామని.. ప్రతి పేదవాడి బతుకులు మార్చే దిశగా సీఎం జగన్ అడుగులు వేస్తున్నారని కొడాలి నాని అన్నారు. లంచం లేకుండా, వివక్ష లేకుండా నేరుగా పెన్షన్లు ఇంటికి వస్తున్నాయంటే అది మీ బిడ్డ జగన్ పాలన గొప్పతనమన్నారు. మంత్రి పదవుల్లో 68శాతం ఎస్సీలు, బీసీలు, వెనుకబడిన వర్గాలు ఉన్నాయని చెప్పడానికి గర్వపడుతున్నామన్నారు. దేశంలో ఎప్పుడూ జరగని విధంగా..రాష్ట్రంలో ఎప్పుడూ చూడని విధంగా .. 50శాతం సీట్లలో వెనుకబడిన వర్గాలు పోటీ చేస్తున్నారని కొడాలి నాని అన్నారు. ప్రజలందరూ సీఎం జగన్ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో కృష్ణాజిల్లా యువజన విభాగ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, గుడివాడ రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ మట్ట నాగమణి జాన్ విక్టర్, జడ్పిటిసి గొళ్ల రామకృష్ణ, ఎంపీపీ గద్దె పుష్పరాణి, వైస్ ఎంపీపీ బట్టు నాగమల్లేశ్వరి, ఎంపీటీసీలు గుంజ వంశీధర్, సింగవరపు ఝాన్సీ రాణి, గుడివాడ మండల సచివాలయాల కన్వీనర్ కారే జోసెఫ్, సర్పంచులు మేగడ మురళీధర్, తోట వీరరామయ్య, పఠాన్ గోస్లా, మేడేపల్లి ప్రభాకర్ రావు, ఇస్సా కృష్ణమూర్తి, వెలగలేటి రమ్య, లిగుడివాడ నియోజకవర్గం లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులులి మాజీ జడ్పిటిసి చిన్ని దుర్గాప్రసాద్, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు తోట వెంకాయమ్మ, %ూఎ౎% డైరెక్ట్ చందనపల్లి సుందర రావు, మాజీ సర్పంచ్ సింగవరపు సుబ్బారావు, బూత్ కమిటీ ఇంచార్జి బుడిమెల్లి వినోద్, పిల్లి బెనర్జీ, సురపనేని కళ్యాణ్, డొక్కు రాంబాబు, మేకల సత్యనారాయణ, ఏలేటి ఆగస్టు, లోయ రాజేష్, గుడివాడ ప్రభాకర్,గిరి బాబాయ్, తోట రాజేష్, ఘంటా సురేష్, నల్లమోతు జగదీష్, చుండూరి శేఖర్, గుడ్లవల్లేరు మండల యువజన విభాగ అధ్యక్షుడు గుదే రవి, చుండి బావి, పుల్లేటికుర్తి కృష్ణ, నీరుడు ప్రసాద్, క్రేన్ బాబి, అబ్దుల్ రజాక్, కర్రే నాని, కర్రే చిన్ని, చింతాడి నాగూర్, ఘంటా శ్రీను, నియోజకవర్గ పరిధిలో గుడివాడ టౌన్, రూరల్, , గుడ్లవల్లేరు మండలాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ విభాగాల నాయకులు, కొడాలి నాని అభిమానులు, పెద్ద సంఖ్యలో ప్రజానీకం పాల్గొన్నారు.

## ప్రజలకు మేలు జరుగుతుంది

అని, జాబ్ క్యాలండర్ అని చెప్పి యువతను మోసం చేశారు అని, వారంలో సీపీఎస్ రద్దని జిపిఎస్ తీసుకువచ్చారు. చివరకు అదీ లేక నిరుద్యోగులను మోసం చేసినది జగన్మోహన్ రెడ్డి అని ఆరోపించారు.ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జీతాలు, పెన్షన్ లు కూడా వచ్చే పరిస్థితి లేదు అని. ఒక్క చాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి నిజస్వరూపం ఈ 5 సంవత్సరాల లోనే బట్టబయలైందన్నారు.ఈరోజు ఈ వైసీపీ వచ్చిన తర్వాత దెబ్బతిన్నటువంటి పేద బడుగు బలహీనవర్గాల కు నారా చంద్రబాబు నాయుడు గారు అయితేనే న్యాయం చేస్తారని నారా చంద్రబాబునాయుడు గారు తెలుగుదేశం పార్టీ మాత్రమే ప్రజలకు ఎప్పుడు తోడుగా నిలబడ్డాయని కాబట్టి గెలుపు మనదే అని ధీమావ్యక్తం చేశారు.టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు అదేవిధంగా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సంయుక్తంగా ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో లో మహిళలందరికీ బస్సులో ఉచిత ప్రయాణం, తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15వేల రూపాయలు చొప్పున ఇవ్వడం, ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్ల నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500 రూపాయలు ఇవ్వడం, దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి రైతుకు సంవత్సరానికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం,20 లక్షల మంది యువతకు ఉపాధి నిరుద్యోగులకు యువకులం నిధి నుంచి నెలకు 3,000 నిరుద్యోగ భృతి, ఇంటింటికి మంచినీరు పథకం, బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాల అండ, అలాగే పేదలను సంపన్నలను చేసే %ూ%4 ఐదేళ్లలో కనీసం రెట్టింపు ఆదాయం గురించి పూర్ %శీ% రిచ్ అనే పథకాలు వంటివి వారికి వివరించడం జరిగినది అని తెలిపారు.

ఈ జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది, ఎన్నికలకు ఇంకా 10 రోజులు సమయం మాత్రమే మిగిలి ఉంది ఈ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాన్ని పాల ద్రోలి మళ్లీ ప్రజలకు స్వర్ణ యుగం లాంటి తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడడానికి సైకిల్ గుర్తు మీద ఓటు వేసి పార్లమెంట్ అభ్యర్థిగా కేసినేని శివనాద్ చిన్ని ని సెంట్రల్ నియోజకవర్గ %మీూ% అభ్యర్థిగా బోండా ఉమా మహేశ్వర రావుని గెలిపించుకోవాలని కోరడం జరిగినది.

## హెూమ్ ఓటింగ్ పరిశీలించిన జిల్లా కలెక్టర్

న్నారు. అనం తరం గన్నవరం జడ్పీ బాయ్స్ హై స్కూల్ ఆవరణలో ఎన్నికల స్ట్రాంగ్ రూమ్ కలెక్టర్ పరిశీలించి ఈవీఎం కమిషనింగ్ అంటే బ్యాలెట్ యూనిట్ లో బందరు పార్లమెంట్ బ్యాలెట్ పేపర్ సెట్ చేయడం, కంట్రోల్ యూనిట్ లో అభ్యర్థులు వారి గుర్తులు లోడ్ చేయడం వాటికి సీల్ వేయడం వంటి కార్యక్రమాన్ని పరిశీలించారు. రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ గన్నవరం నియోజకవర్గంలో ఈవీఎం కమిషనింగ్ వివరాలు కలెక్టర్ కు తెలియజేశారు.

గన్నవరం నియోజకవర్గ పరిధిలో హెూం ఓటింగ్కు అర్హత గల 273 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వారి ఇంటి వద్దనే హెూం ఓటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గన్నవరం తాసిల్దారు పవన్ కుమార్, ఉంగుటూరు తాసిల్దార్ జేవీ సుబ్బారావు, హెూమ్ ఓటింగ్ బృందంలో పివో లు పి. దాస్, కే మాధవరావు, మైక్రో అబ్జర్వర్ చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పేదలకు చేసింది ఏమీ లేదు

మద్దతు పలికారు.ఎవరు ఇంటింటికి మంచి చేశారో ఎవరు ప్రజలందరిని మోసగించారో ప్రజలకు తెలుసని అన్నారు.చంద్రబాబు హయాంలో అమ్మ ఒడి ఉందా, చేయూత, ఆసరా, చేదోడు, విద్యా కానుక, విద్యా దీవెన, రైతు



భరోసా, ఉచితంగా ట్యాబులు, ఉచితంగా ఇళ్ల స్థలాలు జగనన్న కాలనీలు ఇవన్నీ ఉన్నాయా అని ప్రశ్నించారు.మరి పేద ప్రజలకు ఇంత మంచి చేసిన జగనన్నకు అండగా నిలిచి మోసం చేసే చంద్రబాబును తరిమి వేయాలని పిలుపునిచ్చారు.ఇంటికో ఉద్యోగం ఇస్తానని మోసం చేసిన చంద్రబాబు గురించి యువత తెలుసుకోవాలన్నారు గ్రామ సచివాలయ ఉద్యోగాలు, వార్డు సచివాలయ ఉద్యోగాలు, వాలంటీర్లు, ఇలా లక్షలాదిమందికి ఒకేసారి ఉద్యోగ అవకాశాలు కల్పించిన జగనన్నకు తోడుగా ఉండాలని కోరారు.ఫ్యాను గుర్తుకు ఓటేద్దాం సమర్థమైన ముఖ్యమంత్రి జగనన్నను ఎన్నుకుందాం ,పేద ప్రజలకు మరింత మంచి చేద్దాం అంటూ ఓటర్లను అభ్యర్థిస్తు ఎమ్మెల్యే ప్రచారంలో ముందుకు సాగారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# పెడనలో హెూమ్ ఓటింగ్ పరిశీలించిన జిల్లా కలెక్టర్

పెడన, మేజర్ న్యూస్:ఎన్నికల నిబంధనల ప్రకారం ఓటరు డిక్లరేషన్ తీసుకోవాలని, సీక్రసీ ఆఫ్ ఓటింగ్ తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. ఈ మేరకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గురువారం నియోజక వర్గంలో హెూం ఓటింగ్ నిర్వహణ తీరు పరిశీలించారు.

తొలుత కలెక్టర్ పెడనలో తోటమూల దళిత వాడలో పిడబ్ల్యుడి ఓటర్ ఆకుల వెంకటస్వామి ఇంటి వద్ద హెూమ్ ఓటింగ్ బృందం నిర్వహిస్తున్న హెూం ఓటింగ్ పరిశీలించారు. ఎన్నికల నిబంధనల మేరకు ఓటరు డిక్లరేషన్ తీసుకోవాలని, సీక్రసీ ఆఫ్ ఓటింగ్ తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం 85 ప్లస్ వయస్సు గలవారు దివ్యాంగులు, పోలింగ్ బూత్ కు వచ్చి ఓటు వేయలేని స్థితిలో ఉన్నవారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించిందని, ఈ సౌకర్యాన్ని వారు సక్రమంగా వినియోగించుకునేలా హెూం ఓటింగ్ బృందాలు కృషి చేయాలన్నారు. అనంతరం మార్కెట్ యార్డ్ ఆవరణలో ఎన్నికల స్ట్రాంగ్ రూమ్ కలెక్టర్ పరిశీలించి ఈవీఎం కమిషనింగ్ అంటే బ్యాలెట్ యూనిట్ లో బ్యాలెట్ పేపర్ సెట్ చేయడం, కంట్రోల్ యూనిట్ లో అభ్యర్థులు వారి



గుర్తులు లోడ్ చేయడం వాటికి సీల్ వేయడం కార్యక్రమాన్ని పరిశీలించారు. రిటర్నింగ్ అధికారి, ముడా విసి పి. వెంకటరమణ పెడన నియోజకవర్గంలో ఈవీఎం కమిషనింగ్ వివరాలు కలెక్టర్కు నివేదించారు.పెడన తాసిల్దారు రావి రాంబాబు, హెూమ్ ఓటింగ్ బృందంలో పివో ఈ. మధుమోహన్, మైక్రో అబ్జర్వర్ పి దివాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాసేవే "గద్దె" ప్రధాన అజెండా

## 2వ డివిజన్ ప్రచారంలో గద్దె బ్రదర్స్

విజయవాడ తూర్పు , మేజర్ న్యూస్ : మూడవసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న గద్దె రామ్మోహన్ కి ప్రజాసేవ తప్ప మరొకటి తెలీదని యువ నాయకులు గద్దె రాజేష్, గద్దె హేమాన్షు అన్నారు. నియోజకవర్గ ప్రజలే ఆయనకు దేవుళ్ళని, ప్రజాసంక్షేమమే ప్రధాన అజెండా అని అన్నారు. ఇలాంటి నాయకుడిని మళ్ళీ అత్యధిక మెజార్టీతో గెలుపించుకోవాలని పిలుపునిచ్చారు. కూటమి అభ్యర్థులు గద్దె రామమోహన్ ను తూర్పు ఎమ్మెల్యేగా, కేశినేని శివనాథ్ (చిన్ని)ని ఎం.పిగా గెలిపించాలని కోరుతూ 2వ



డివిజన్ బెత్లహేమ్ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి గద్దె బ్రదర్స్ గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించి బెత్లహేమ్ నగర్ చిన చర్చి, పెద చర్చి ఏరియాలలో పర్యటించారు. పేద ప్రజల కోసమే ఎన్టీఆర్ పార్టీ స్థాపించారని, ఆయన స్ఫూర్తితో చంద్రబాబు నాయకత్వంలో గద్దె రామమోహన్ ప్రజాసేవకే జీవితం అంకితం చేసి ముందుకు వెళుతున్నారన్నారు. మన భవిష్యత్తు బాగుండాలంటే, ఉపాధి మార్గాలు పొందాలంటే, పెరిగిన ధరలు తగ్గాలన్నా సైకిల్గుర్తుకే ఓటు వేసి గద్దె రామమోహన్, కేశినేని చిన్నిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దాసరి గాబ్రియేలు, దోమకొండ రవి, సుగసాని కృష్ణప్రసాద్, కొండపర్ల దిలీప్, నాళం నరేంద్ర, కోయ శ్రీమన్నారాయణ, నాగుల్ మీరా, ఎలిశల సురేష్, షేక్.షకీలా బేగం, పి.రత్నశ్రీ తదితరులు ఉన్నారు.

# హెూం వోటింగ్ వేగవంతం గావించాలి

**ఉయ్యూరులో హెూమ్ ఓటింగ్ పరిశీలించిన జిల్లా కలెక్టర్**

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గురువారం పెనమలూరు నియోజకవర్గంలో హెూం ఓటింగ్ నిర్వహణ తీరు పరిశీలించారు. తొలుత గంగూరు ధనేకుల ఇంజనీరింగ్



కళాశాలలో ఎన్నికల స్ట్రాంగ్ రూమ్ కలెక్టర్ పరిశీలించి ఈవీఎం కమిషనింగ్ అంటే బ్యాలెట్ యూనిట్ లో బందరు పార్లమెంట్ బ్యాలెట్ పేపర్ సెట్ చేయడం, కంట్రోల్ యూనిట్ లో అభ్యర్థులు వారి గుర్తులు లోడ్ చేయడం వాటికి సీల్ వేయడం వంటి కార్యక్రమాన్ని పరిశీలించారు. రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ డి రాజు పెనమలూరు నియోజకవర్గంలో ఈవీఎం కమిషనింగ్ వివరాలు కలెక్టర్ కు తెలియజేశారు. కలెక్టర్ ఉయ్యూరులో పిడబ్ల్యుడి ఓటర్ ఐలూరి నాగరాజు ఇంటి వద్ద హెూమ్ ఓటింగ్ బృందం నిర్వహిస్తున్న హెూం ఓటింగ్ పరిశీలించారు. ఎన్నికల నిబంధనల మేరకు ఓటరు డిక్లరేషన్ తీసుకోవాలని, బ్యాలెట్ నెంబర్, వోటర్ సీరియల్ కరెక్ట్ గా వేయాలని, సీక్రసీ ఆఫ్ ఓటింగ్ తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం 85 ప్లస్ వయస్సు గలవారు దివ్యాంగులు, పోలింగ్ బూత్ కు వచ్చి ఓటు వేయలేని స్థితిలో ఉన్నవారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించిందని, ఈ సౌకర్యాన్ని వారు సక్రమంగా వినియోగించుకునేలా హెూం ఓటింగ్ బృందాలు కృషి చేయాలన్నారు. ఉయ్యూరు మున్సిపల్ కమిషనర్ ఈ వెంకటేశ్వరరావు పెనమలూరు నియోజకవర్గ పరిధిలో హెూం ఓటింగ్కు అర్హత గల 379 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వారి ఇంటి వద్దనే హెూం ఓటింగ్ నిర్వహిస్తున్నట్లు కలెక్టరు కు తెలిపారు. ఓటర్ల వద్దకు వెళ్లే ముందుగా హెూమ్ ఓటింగ్ బృందం సభ్యులు సంబంధిత ఫారాలు డిక్లరేషన్లు అన్ని సిద్ధం చేసుకుని హెూమ్ ఓటింగ్ వేగంగా జరిగేలా చూడాలని కమిషనర్ కు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు తాసిల్దారు ఎన్. గురుమూర్తి రెడ్డి, హెూమ్ ఓటింగ్ బృందంలో పివో పి.వి.రమణ, మైక్రో అబ్జర్వర్ ఏ కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

# 16 కుటుంబాలకు కండువా కప్పి ఆహ్వానించిన సౌమ్య

నందిగామ, మే 2, మేజర్ న్యూస్: మండలంలోని అంబారుపేట గ్రామానికి ఎనిమిదో వార్డు ఎస్సీ కాలనీకి చెందిన 16 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. గ్రామ, మండల పార్టీల నేతృత్వంలో కూటమి అభ్యర్థి



తంగిరాల సౌమ్య వారికి టీడీపీ కండువాలు వేసి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన వారిలో పత్రా శ్రీనివాసరావు, శేషగిరి, రవి, దుడ్డు రామారావు, శీలపోగు నాగేశ్వరరావు, నాగరాజు, పత్రా టార్జన్, వెంకయ్య, శీలపోగు తిరుపతిరావు, నాగరాజు, రాజేష్, మార్కపూడి నాగేంద్ర, శీలపోగు నవనీతం, సత్యవతి, పత్రా తిరుపతమ్మ, దుడ్డు కోటేశ్వరిలు ఉన్నారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి లేదన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే అభివృద్ధి జరుగుతుందన్నారు. కూటమి అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తామన్నారు. అసెంబ్లీ అభ్యర్థి తంగిరాల సౌమ్య, విజయవాడ పార్లెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)ల గెలుపుకు పాటుపడతామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ



హెూదాలలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి బ్యాచ్ నుండి మచిలీపట్నం రక్షించండి

**లంకిశెట్టి బాలాజీ**

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : గంజాయి బ్యాచ్ నుండి మచిలీపట్నం రక్షించండి అని రాష్ట్ర డిజిపి కి మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ ఫిర్యాదు చేశారు. దేశంలోనే మంచి పేరు ప్రతిష్టలు ఉన్న మచిలీపట్నం నేడు గంజాయి బ్యాచ్ అసాంఘిక శక్తులతో భయపడుతుందని, తక్షణమే గంజాయి బ్యాచ్ ని ఉక్కు పాదంతో అణిచివేయాలని రాష్ట్ర డైరెక్టర్ జనరల్‌ఆఫ్ పోలీస్ మచిలీపట్నం న్యాయవాదుల సంఘం మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ గురువారం ఫ్యాక్స్ ద్వారా వినతిపత్రాన్ని పంపారు. మచిలీపట్నంలో లంకిశెట్టి బాలాజీ వీలేకరులు తో మాటలాడుతూ గత రెండు నెలలుగా మచిలీపట్టం పరిసర ప్రాంతాలలో గంజాయి తో యువత అనేక కేసుల్లో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పోలీసు రికార్డులు తెలియజేస్తాయని బాలాజీ పేర్కొన్నారు.



గంజాయి బ్యాచ్ జిల్లా మచిలిపట్నం ప్రభుత్వాసుపత్రిలోనూ నవీన్‌మిటల్ కాలనీ లోను మాచవరం లో సేడిస్ట్ వలె ప్రవర్తిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. రాత్రి వేళల్లో మచిలీపట్నం రైల్వే స్టేషన్ నుండి వస్తున్న ప్రయాణికులను గంజాయి బ్యాచ్ అడ్డుకుని చిరు దోపిడీలు కు పాల్పడుతున్నారని బాలాజీ పేర్కొన్నారు. ఇటీవల మాచవరంలో గంజాయి బ్యాచ్ బడ్డీ కొట్టు పగలగొట్టి షాప్ లో ఉన్న సామాన్లు దోచి వేయటం స్థానికులు అరెస్ట్ చేసి మీడియా కూడా తెలియపరిచిన విషయాన్ని బాలాజీ పేరుకున్నారు. గంజాయి వంటి మారకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో కేసులు విచారణ చేయుటకు మచిలీపట్నంలో జిల్లా జడ్జి హెూదా గలని,ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటరు ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్షేత్రస్థాయిలో నేరం నియంత్రణలో పూర్తి వైఫల్యం చెందిందని బాలాజీ పేర్కొన్నారు. గంజాయినియంత్రణ పై విద్యాసంస్థలు తల్లి తండ్రులు వారి పిల్లలు పట్ల అప్రమత్తంగా వుండాలన్నారు.

# 5వ వార్డులో గడపగడపకు వైసీపీ

ఉయ్యూరు, మేజర్ న్యూస్: గడప గడపకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో పాల్గొని భాగంగా పట్టణంలోని 5వ వార్డులో జోగి రమేష్ తనయుడు జోగి రాజీవ్, జోగి రేష్మ ప్రియాంక ఇళ్లను సందర్శిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించార్తు, ఏమైనా సమస్యలు ఉంటే త్వరలో పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అబ్దుల్ మతీన్ ఇంటింటి ప్రచారం

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : మచిలీపట్నం స్థానిక జవారుపేట టెక్యా, ఖొజ్జిల్లి పేట తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన మచిలీపట్నం కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి అబ్దుల్ మతీన్. ఈ కార్యక్రమంలో నల్లబోలు



కుమారి, రజియా సుల్తానా, పేరిశెట్టి నాగరాజు, నూరుద్దీన్, మహమ్మద్ ఆరిఫ్, డాక్టర్ గౌస్ మొహిద్దిన్, మట్టా దత్తుడు శామ్యూల్ హైదర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశంలోకి చేరికలు..

రెడ్డిగూడెర, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బై బై చెప్తూ పలువురు వైకాపా నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. రెడ్డిగూడెం మండలం కొత్త నాగులూరు గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్య చంటిబాబు, భారోతు సక్రు, లావూరి రాజా, లావూరి రామకృష్ణ ప్రసాద్, జరపల సక్రి, అజ్మీర నాగమణి, తొమ్మండ్రు శ్రీనివాసరావు, మందపాటి



విమలమ్మ, నందిపాము పావని, లావూరి సీతారామయ్య, కుంపటి సుందరమ్మ తదితరులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మైలవరం టిడిపి మహాకూటమి అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్ గారు వీరందరికీ పసుపు కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి గారు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు విసిగి వేసారి పోయి, చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలకు, మహాకూటమి మేనిఫెస్టోకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జనసేన, తెలుగుదేశం, పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు ప్రశంసా పత్రాలు

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రామ్ (ఎల్ఐపి) లో శిక్షణ పొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి అందచేశారు. యూనిసెఫ్ అనుబంధ సమగ్ర శిక్ష సంస్థ



సహకారంతో ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత విద్యా మండలి, బిసిడిఇ సంయుక్తంగా నిర్వహించిన ఎల్ఐపి కార్యక్రమంలో శిక్షణ పొందిన తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రశంసా పత్రాలను గురువారం ప్రిన్సిపాల్ కు అందించారు. డిగ్రీ విద్యార్థులు ఖాళీ సమయాలలో తమలో దాగి వున్న ప్రతిభకు మెరుగులు దిద్దుకోవడం కోసం లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రామ్ కు రూపకల్పన చేయడం మంచి పరిణామం అని ఉపకులపతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు, విశ్వవిద్యాలయ బోర్డు ఆఫ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ త్రూ ఎడ్యుకేషన్ (బిసిడిఇ) సమన్వయకర్త డాక్టర్ ఎం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మేనిఫెస్టోతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధ్యం

**-తంగిరాల సౌమ్య**

**-అడుగడుగునా జన నీరాజనాలు**

కంచికచర్ల మే 2 మేజర్ న్యూస్ : టీడీపీ జనసేన బీజేపీ ఉమ్మడిగా విడుదల చేసిన మేనిఫెస్టోపై కూటమి అభ్యర్థి శ్రీమతి తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఇది ప్రజల గళం నుంచి వచ్చిన ప్రజా మేనిఫెస్టో అని చెప్పారు.గురువారం



ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కంచికచర్ల మండలంలోని చెవిటికల్లు, గని ఆత్కూరు, కొత్తపేట గ్రామాల్లో ఆమె పర్యటించారు. ఆమెకు గ్రామాల్లో ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పట్టారు.హారతులతో స్వాగతించారు.ఈ క్రమంలో సౌమ్య మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే కూటమి మేనిఫెస్టో లక్ష్యమని స్పష్టం చేశారు. యువగళం, ప్రజాగళం, జనవాణిలు, కూటమి విడుదల చేసిన వాట్సాప్ నెంబర్‌కు వచ్చిన 1లక్షా 30వేల వినతుల ఆకాంక్షల్లో నుంచి మేనిఫెస్టోను రూపొందించామన్నారు.బాబు షూరిటీకి మోదీ గ్యారెంటీ తోడుగా ఉందని అన్నారు కూటమి మేనిఫోస్టోకు కేంద్ర సహకారం పూర్తిగా ఉందని తెలిపారు.

కూటమి మేనిఫెస్టోలో ప్రాంతీయ సమతుల్యత ఉందని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు.

జగన్ రెడ్డి తొత్తులతో కలిసి తయారు చేసిన మేనిఫెస్టో అట్టర్ ఫ్లాప్ అయ్యిందని చిత్తుకాగితంగా జనం దాన్ని చెత్త బుట్టలో వేస్తున్నారని వ్యాఖ్యలు చేవారు. జగన్ వైసీపీ ప్రభుత్వం యువతను నట్టేట ముంచాడుని, రైతులను దగా చేశాడని, ఉద్యోగస్తులను హింసించాడని జగన్ రెడ్డిని జనాలు నమ్మడంలేదు అని అన్నారు. కూటమి మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని.. అందుకే అందరూ ఆదరించి పాలాభిషేకాలు చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు మొదటి సంతకం మెగా డీఎస్సీపై ఉంటుందని,రెండో సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై ఉంటుందని వెల్లడించారు.గ్రామాల్లోకి మాయ మాటలు మోసపూరిత వాగ్దానాలతో వస్తున్న మొండితోక వసూల్ బ్రదర్స్ కు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలన్నారు. అసెంబ్లీ అభ్యర్థిగా తనకు, విజయవాడ పార్లమెంట్ అభ్యర్థిగా కేశినేని శివనాథ్ (చిన్ని)కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. ప్రచారంలో ఆయా గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం విశేషం.



## 17వ డివిజన్‌లో ఎన్నిక ప్రచారం

విజయవాడ తూర్పు ,మేజర్ న్యూస్:గురువారం నాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని 9వ డివిజన్,శ్రీరామ్ నగర్,పి%డ%టి కోర్టర్స్, మైత్రి నగర్ ప్రాంతాలలో దేవినేని సుధీర ,17వ డివిజన్,తారకరామ



నగర్ కట్ట ప్రాంతాలలో దేవినేని క్రాంతి,కేశినేని హైమ వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి గడప గడపకి వెళ్లి ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల గురుంచి వివరించి, 2024 వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే తూర్పు నియోజకవర్గంలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను మ్యానిఫెస్టో కరపత్రాలు అందించి,ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలని ప్రజలను అభ్యర్థించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరత్నాలు పక్కగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళుతున్న ఏకైక ముఖ్యమంత్రి సీఎం జగన్ అని, సీఎం జగన్ సహకారంతో నియోజకవర్గంలో అన్ని డివిజన్లు అభివృద్ధి చేస్తున్న దేవినేని అవినాష్ రాబోయే ఎన్నికల్లో విజయం సాధించడం తధ్యమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి, 9వ డివిజన్ ఇంచార్జ్ వల్లూరి ఈశ్వర ప్రసాద్ మరియు డివిజన్ అధ్యక్షులు,వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# నిడుమోలులో ఎమ్మెల్యే అభ్యరి కైలే అనిల్ కుమార్ ఎన్నికల ప్రచారం

పామర్రు మే 2 మేజర్ న్యూస్ :పామర్రు నియోజకవర్గ వైయస్సార్సీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ గురువారం మొవ్వ



మండలం పరిధిలోని నిడుమోలు, మంత్రిపాలెం, అవురు పూడి, చినముత్తేవి , కారకంపాడు, అయ్యంకి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. విజయహారతులు అందిస్తూ మేమున్నామంటూ అక్కచెల్లెమ్మలు ఆశీర్వదించారు. జగనన్న పాలనలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమం పథకాలు ఇచ్చాం - మీ ఊరి రూపురేఖలు మార్చి అభివృద్ధి చేశాం, అందరికీ అండగా నిలిచామని ప్రజలకు సేవకుడిలాగా ఉండడమే నా లక్ష్యం అని పేర్కొన్నారు. సకల జనుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించి, ఫ్యాను గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరుతున్నానన్నారు. మళ్ళీ జగనన్నను, కైలే అనిల్ కుమార్ ను గెలిపిస్తామని చెప్పిన ఆయా గ్రామాలప్రజలు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యురాలు రాజులపాటి పార్వతి , ఎంపీపీ కొండేటి ఇందిర, మండల పార్టీ కన్వీనర్ రాజులపాటి రాఘవరావు మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలోకార్యకర్తలు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న చలమలశెట్టి ఏడుకొండలు

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : పేర్ని నానికి రాజకీయంగా మూడు దశాబ్దాలుగా వెన్నంటే ఉంటూ అన్ని విషయాలలో ప్రోత్సాహం అందిస్తున్న చలమలశెట్టి ఏడుకొండలు మరియు అతని మిత్ర బృందం 50 కుటుంబాలతో



గురువారం కొల్లు రవీంద్ర, బండి రామకృష్ణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పేర్ని నాని మాయ మాటలకు మోసపూరిత వాగ్దానాలకు పెట్టింది పేరని అతని విషపు ఆలోచనలు బందరుకు ఎంతో నష్టం కలిగిస్తున్నాయని గ్రహించడానికి చాలా సమయం పట్టిందన్నారు. ఇప్పటికైనా పేర్ని నాని కబంధహస్తాల నుండి బందరును విముక్తి కలిగించాలని కొల్లు రవీంద్ర బండి రామకృష్ణ ఆధ్వర్యంలో పార్టీలకు చేరడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ చలమలశెట్టి ఏడుకొండల తీసుకున్న నిర్ణయం ఎంతో అభినందనీయమని అనేకమంది ఇంకా మాయమాటలకు మోసపూరిత వాగ్దానాలు నమ్మి వారి భవిష్యత్తుకి, బందరు అభివృద్ధికి నష్టం కలిగిస్తున్నారు అన్నారు. తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి ఆధ్వర్యంలో ఇప్పటికే ప్రజా రంజకమైన మేనిఫెస్టోని ప్రకటించడం జరిగిందన్నారు. ఈ మేనిఫెస్టో భవిష్యత్తులో పేద ప్రజలందరికీ మంచి మేలు జరుగుతుందని మనసా వాచా కర్మేనా నమ్మి చిత్తశుద్ధితో ఈసారి తెలుగుదేశం జనసేన బిజెపికి అవకాశం కల్పిస్తే బందరు సువర్ణ అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. డివిజన్ ఇంచార్జ్ రామ గాని రత్నాకర్, పంచ పర్వాల కాశీ విశ్వనాథ్ చంటి ఆధ్వర్యంలో చలమలశెట్టి ఏడుకొండలు, నూకల రామ్ కుమార్డా, డాక్టర్ కమ్మినేని సాయికృష్ణ, మాజీ ఎమ్మార్వో శేఖర్, చలమలశెట్టి రమణ, నరహరిశెట్టి సుభాస్, సోడిశెట్టి ప్రసాద్, నరహరిశెట్టి సుజాత, నూకల విజయలక్ష్మి, తోట ఝాన్సీ, చలమలశెట్టి సుజాతాలు మరియు వారి మిత్రబృందాలు 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందన్నారు.

# పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్సీ అరుణ్

నందిగామ, మే 2, మేజర్ న్యూస్: మండలం లోని పెద్దవరం గ్రామ తెలుగుదేశం పార్టీకి గుడ్ బై చెప్పిన కీలక నేతలు పసుపులేటి పుల్లారావు, రామిశెట్టి కొండ లను పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏపీ ఆగ్రో డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మంగునూరు కొండారెడ్డి ఆధ్వర్యంలో.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు.పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా అరుణ్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టో బూటకమని తేలిపోయింది.అమలు సాధ్యం కానీ హామీలతో.ఉమ్మడి మేనిఫెస్టో ప్రకటించడంతో బిజెపి కూడా తెలుగుదేశం తీరుపై గుర్రుగా ఉంది.జగనన్న ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరు.ప్రజా బలంతో మరోసారి భారీ మెజారిటీతో నందిగామలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుంది.రాష్ట్రంలో 175 సీట్లలో గెలవటమే టార్గెట్ గా పనిచేస్తున్నాం అన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.





# వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరిక

విజయవాడ సెంట్రల్ , మేజర్ న్యూస్:సెంట్రల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో 24వ డివిజన్ న్యూ గిరిపురం ప్రాంతానికి చెందిన వైసీపీ నుంచి మొండితోక స్వామి,నీలం సునీల్ కుమార్,బుద్ధ నరేష్ కుమార్,నీలం సందీప్ టిడిపి పొలిట్ బ్యూరోసభ్యులు సెంట్రల్ నియోజకవర్గ బిజెపి జనసేన బలపరిచిన తెలుగుదేశం అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరటం జరిగింది.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, సెంట్రల్ నియోజక వర్గ మాజీ శాసనసభ్యులు బొండా ఉమా మహేశ్వరరావు హాజరయ్యి కొత్తగా పార్టీలోకి చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.అనంతరం బోండా ఉమా మాట్లాడుతూబీ-గత తెలుగుదేశం ప్రభుత్వం లో చదువుకున్న వారికి,కూలి పనులు చేసుకునేవారికి ఉపాధి అవకాశాలు ప్రపంచ వ్యాప్తంగా కల్పించినటువంటి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు గారిని అక్రమ నిర్బంధానికి వ్యతిరేకంగా ఈరోజు ప్రజలు, మేధావులు, విద్యార్థులు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ వైపు ఆకర్షితులు అవుతున్నారని ఇందులో భాగంగా ఈరోజు న్యూ గిరిపురం వైసీపీ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారని, ఇక ముందు కూడా ఈ చేరికలు పెద్ద ఎత్తున సెంట్రల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో ఉంటాయని తెలిపారు. ఈరోజు ఈ సైకో ముఖ్యమంత్రిని దించవలసిన అవసరం ఉందని ప్రజలు, ప్రతిపక్షాలు మేధావులు, విద్యార్థులు కలిసికట్టుగా పనిచేయాలని పార్టీలకు అతీతంగా ఈరోజు చంద్రబాబు నాయుడు గారు తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వటం చూస్తుంటే ఈ ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుందని సెంట్రల్ నియోజకవర్గంలో ఒక పక్కన తాను,ఇంకో పక్కన,మా కుటుంబ సభ్యులు నిత్యం ప్రజల కష్టాలు తెలుసుకోవడానికి ప్రతి ఇంటికి వెళ్తుంటే ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చినాక ప్రజల అష్టకష్టాలు పడుతున్నారు అని ఇంకొక 9 రోజులు మాత్రమే ఎన్నికలు ఉన్నాయి తప్పకుండా రానున్నది మన ప్రభుత్వం అని వారికి ధైర్యం చెప్పడం జరిగింది.

ఈ సందర్భంగా ఈరోజు ముందుచూపుతో తెలుగుదేశం పార్టీలోకి జాయిన్ అయిన వారికి బోండా ఉమామహేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు,చింతల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను గెలిపిస్తే

## నిస్వార్థంగా సేవ చేస్తా- జమదగ్ని

పెడన, మేజర్ న్యూస్‌బీ రాబోయే ఎన్నికలలో నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థిగా రైతు గుర్తుతో పోటీ చేస్తున్న తనకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే రైతులు మరియు చేనేత కార్మికుల కోసం పోరాటం చేస్తూ అవినీతి నిర్మూలనతో నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేస్తానని స్వతంత్ర అభ్యర్థి రాజులపాటి జమదగ్ని అన్నారు. ఈ మేరకు పాత్రికేయల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర అభ్యర్థిగా తన భార్య సర్పంచ్ గా పని చేస్తూ రైతుల కోసం నిస్వార్థంగా సేవ చేస్తున్నామని రైతు సమస్యలపై పోరాడుతూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నామని అన్నారు. ప్రధాన పార్టీలు అధికారంలోకి వచ్చిన రైతుల సమస్యలను విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ఒక్క రైతు ఉంటే రైతు సమస్యలే ఉండవని అందుకే ప్రజల కోసం రైతుల కోసం స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశానని తెలిపారు. గత కొంతకాలంగా ధార్మికంగా దైవ సేవలో పనిచేస్తున్నానని అవినీతి నిర్మూలనతో నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేస్తానని ప్రముఖ దేవాలయాల్లో ప్రమాణం చేయడం కూడా జరిగిందని పేర్కొన్నారు. అంతేకాక ఈ నియోజకవర్గంలో చేనేత కార్మికులు కూడా ఎక్కువగా ఉన్నారని వారు కూడా అనేక సమస్యలతో బాధపడుతూ ఉండటం తన స్వయంగా గమనించానని చెప్పారు. రాబోయే ఎన్నికలలో రైతు గుర్తుపై ఓటు వేసి తనకు అఖండ విజయాన్ని చేకూర్చాలని ఓటర్లను కోరారు.



# ఎద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపింది వైఎస్ జగనే: షేక్ ఆసిఫ్

విజయవాడ పశ్చిమ, మేజర్ న్యూస్ : పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ తో ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న కేశినేని శ్వేత. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం, 35వ డివిజన్, పూర్ణనందంపేట



పరిధిలో స్థానిక కార్పొరేటర్ బలసాని మణెమ్మ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.అడుగడుగునా డివిజన్ ప్రజలు షేక్ ఆసిఫ్ కి, కేశినేని శ్వేతకి అపూర్వ స్వాగతం పలికారు. షేక్ ఆసిఫ్ , లిడ్ కాప్ చైర్మన్ కాకుమాను రాజశేఖర్ తో కలిసి జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు.సీఎం జగన్ మోహన్ రెడ్డి అందించిన నవరత్నాలు ప్లస్ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్లారు.పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపిన జగన్ మోహన్ రెడ్డిని మళ్ళీ సీఎంగా, ఎంపీగా కేశినేని నాని ని, ఎమ్మెల్యేగా షేక్ ఆసిఫ్ ని గెలిపించుకుంటామని ప్రజలకు భరోసా కల్పించారు.ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ మాట్లాడుతూ కూటమి అభ్యర్థి ఆర్థిక దొంగ, బ్యాంకులను మోసం చేసిన వ్యక్తి అని ఆంధ్ర జ్యోతి పత్రిక లోనే వేశారు.ఏనాడూ ప్రజల్లో లేని, ప్రజా క్షేత్రంలో అనుభవం లేని వ్యక్తి సుజనా చౌదరి అని,సుజనా చౌదరి ని ప్రజలు ఒక స్కామ్ స్టార్, ఆంధ్రా మాల్యా లాగే గుర్తిస్తున్నారనీ,ముస్లిం మైనారిటీలను రెచ్చగొట్టేవిధంగా బీజేపీ వైఖరి ఉంది.పశ్చిమనియోజకవర్గంలో మతోన్మాద శక్తులకు చోటు లేదు.మాయ కూటమికి ప్రజలందరూ బుద్ధి చెప్తారు.నవరత్నాలు ప్లస్ మేనిఫెస్టో ద్వారా సంక్షేమాన్ని మరింత అభివృద్ధిని సీఎం జగన్ అందించనున్నారనీ అన్నారు. చెట్టు పేరు చెప్పుకుని కాయలు అమ్ముకునే వ్యక్తులు టీడీపీ, బిజెపి వాళ్ళు అని అన్నారు. ఈ సందర్భంగా కేశినేని శ్వేత మాట్లాడుతూప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారనీ, ప్రతీ కుటుంబానికి సొంత బిడ్డలా సంక్షేమ పథకాలు ఇచ్చిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అని అన్నారు.నికార సైన కార్యకర్తనీ,మంచి వ్యక్తులకు పోటీ చేసే అవకాశం జగన్ కల్పించారని అన్నారు.ఎన్నో ఏళ్ల నుండి ప్రజాసేవలో మచ్చ లేని నాయకులు ఎంపీ కేశినేని నాని , ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ ఉన్నారు.పశ్చిమలో లోకల్, నాన్-లోకల్ యుద్ధం జరుగుతుంది. సొంత ఇళ్ళు, ఇక్కడ ఓట్లు లేని వాళ్ళు పశ్చిమ నియోజకవర్గంలో స్వలాభం కోసం పోటీ చేస్తున్నారు. విజయవాడ ప్రజల సంక్షేమం కోరి పని చేసే షేక్ అసిఫ్ లాంటి వ్యక్తులనే గెలిపించాలి,ఎన్నో అభివృద్ధి పనులు విజయవాడ కోసం చేసిన నాయకుడు కేశినేని నాని అన్నారు.లీడ్ కాప్ డైరెక్టర్ కాకుమాను రాజశేఖర్ మాట్లాడుతూ పెద వాళ్ళు జగన్ పక్షాన ఉన్నారనీ, ఇచ్చిన మాట తుచా తప్పకుండా నెరవేర్చే నాయకుడు జగన్ అని, గత 14 ఏళ్ళలో ఒక్క చెప్పుకో దగ్గ మంచి పని కూడా చేయని వ్యక్తి చంద్రబాబు నాయుడు, ఇంటి వద్దకే పౌర సేవలను అందిస్తున్న ప్రభుత్వం వైయస్సార్సీపీ ప్రభుత్వం ,లక్షలాది ఎకరాలు ప్రజల దగ్గర లాక్కున్న ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వం, ప్రజా సేవలో నిస్వార్థంగా పని చేస్తున్న ఎంపీ కేశినేని నాని , ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ ని గెలిపించుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తోలేటి శ్రీకాంత్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జమల పూర్ణమ్మ, కార్పొరేటర్ చలపతిరావు, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పొలిమెట్ల శరత్ బాబు,నగర ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోదాల శ్రీనివాసరావు, నాగేళ్ళ సంగీత్ బాబు, కనపర్తి సుజాత దాసు ,శివ,బాబు,కలిమి,సంజయ్, రఫీ,జాకీర్, వజీడ్, థామస్, ఫిలోమన్, ప్రభాకర్,కళ్యాణ్, మహేష్,రాణి, అశోక్, చక్రవర్తి, అజయ్, సుధీర్, దర్శన్, రత్తయ్య, సంసన్,దేవమని, మేరీ,శోభన, ,అపర్ణ, బ్యూలా, ,శ్రీదేవి, షీభ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ జగన్ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం:షేక్ ఆసిఫ్

విజయవాడ పశ్చిమ, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ద్వారానే అభివృద్ధి సాధ్యమనివైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి జనాబ్ షేక్ ఆసిఫ్ అన్నారు. 40వ డివిజన్



కరకట్ట ప్రాంతంలో షారోన్ చర్చ క్రిస్టియన్ సమాజం, దైవ సేవకులు ఫాదర్ కృప కిరణ్ ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గ పాస్టర్లందరూ సుమారు 100 మంది కలిసి అసిఫ్ విజయాన్ని ఆకాంక్షిస్తూ గురువారం సమావేశాన్ని నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో అనేక మతాలు కులాలు శాంతియుత జీవితాలను కొనసాగిస్తు న్నాయన్నారు. మతాల మధ్య, కులాల మధ్య వివాదాలను సృష్టించి రాజకీయ ప్రయోజనాలు పొందే లక్ష్యంతో భారతీయ జనతా పార్టీ కుట్రలు చేస్తుందన్నారు. ఆ క్రమంలోనే ఇక్కడ నుంచి పోటీ చేస్తుందన్నారు. ప్రజల మధ్య చిచ్చుపెట్టే మతతత్వ పార్టీలను తరిమికొట్టేందుకు అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు అందరూ కలిసికట్టుగా కలిసి రావాలని కోరారు.పాస్టర్ లందరూ వైఎస్ఆర్సిపికి జగన్మోహన్ రెడ్డికి, షేక్ ఆసిఫ్ కి పూర్తి మద్దతుగా జరగబోవు ఎన్నికల సంగ్రామంలో భారీ మెజార్టీతో గెలిపిస్తామని ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో 40వ డివిజన్ కార్పొరేటర్ ఆంజనేయ రెడ్డి, పాస్టర్లు చక్రవర్తి, మ్యాటూస్, జాన్సన్, జాన్ వెస్లీ, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు న్యాయం చేసేది కూటమి ప్రభుత్వమే :ఎంపీ బాలశౌరి

పామర్రు మే 2 మేజర్ న్యూస్: బీసీలకు న్యాయం చేసేది తెలుగుదేశం జనసేన బిజెపి ఓటమి మాత్రమేనని మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి అన్నారు. మొవ్వ మండలం పెదపూడిలో బీసీ(గౌడ)ల ఆత్మీయ సమావేశం బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బాలశౌరి మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన నాయకులు విలువలు పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కను ఏడిపిస్తున్నారని ప్రశ్నించిన అమ ర్నాథ్ గౌడ్ ను దారుణంగా చంపిన వారిని చట్టం క్షమించదన్నారు. బీసీ రక్షణ చట్టం తీసుకొస్తే ఎవరూ ఇటువంటి అఘాయిత్యాలకు పాల్పడరని పేర్కొన్నారు. గత అయిదేళ్లలో మచిలీపట్నం పార్లమెం టులో చేసిన అభివృద్ధి తృప్తినిచ్చిందని పేర్కొ న్నారు. గుడివాడ ప్లైఓవర్, మచిలీపట్నంలో మెడి కల్ కళాశాల, పోర్టు నిర్మాణం ఇలా మంచి కార్యక్ర మాలు చేస్తున్నామని చెప్పారు. త్వరలో పామర్రు నుంచి చల్లపల్లి వరకూ జాతీయ రహదారిగా అభి వృద్ధి చేస్తానని, కూచిపూడి నుంచి కౌతవరం రోడ్డుకూడా జాతీయ రహదారిలో కలిపేలా కృషి చేస్తా నని హామీ ఇచ్చారు. అమర్నాథ్ గౌడ్ సోదరి శిరీష గౌడ సంఘ ఆత్మీయ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తనను ఏడాదిన్నరగా ఏడిపిస్తున్నారని నా తమ్ముడు ప్రశ్నిస్తే గోనె సంచిలో చుట్టి



దారు ణంగా చంపేశారన్నారు. బీసీ వాళ్లు తమని ఏమి చేస్తారంటూ వారు ఎగతాళి చేస్తున్నారన్నారు. నాకు బీసీలుగా మీరు ఏమి చేయలేరా అంటూ ప్రశ్నించగా అందరం అండగా ఉంటామని ఆమెకు భరోసా కల్పించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు కుమారుడు నందమూరి రామకృష్ణ మాట్లా డుతూ అమర్నాధ్ కుటుంబాన్ని తెదేపా పూర్తి స్థాయిలో ఆదుకుంటుందని చెప్పారు. బీసీలందరూ ఐక్యంగా తెదేపాను గెలిపించాలని కోరారు. పామర్రు తెదేపా కూటమి అభ్యర్థి వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ వైకాపా పాలనలో బడుగు, బలహీన వర్గాలపై దాడులు, దౌర్జన్యాలు తప్ప ఇంకేమి లేవన్నారు. తెదేపా కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు నన్నపనేని వీరేంద్ర, పార్టీ మండల అధ్యక్ష్య,కా ర్యదర్శులు రామలింగేశ్వరరావు, తులసిదాసు, బీసీ నాయకులు బత్తిన దాసు, తాతా ప్రభాకరరావు తది తరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూచిపూడిలో దాదాపు 70 మంది కాపు యువత ఎంపీ బాలశౌరి సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. వీరందరికీ ఎంపీ బాలశౌరి పార్టీ కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 03
మే 2024

## మొండితోక జగన్మోహనరావు ప్రచారంలో శ్రీనివాస్

నందిగామ, మే 2, మేజర్ న్యూస్: వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ప్రతిదళిత వాడను -ప్రత్యేక పంచాయతీలు చేయడం అనేది చాలా మంచి అంశము. దాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తూ, తెలుగు రాజ్యాధికార



సమితి పార్టీ అధ్యక్షులు జై భీమ్ శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. గురు వారం నాడు మొండితోక జగన్మోహన్ మోహన్ రావు ఎన్నికల ప్రచారంలో పాల్గొని మరొకసారి నందిగామ ఎమ్మెల్యేగా గెలిస్తే , నందిగామ నియోజకవర్గంలో అన్ని వర్గాలకు మేలు , మంచి జరుగుతుందని ఈ సంద ర్భంగా శ్రీనివాస్ తెలిపారు. గెలుపు కోసం తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ పూర్తిస్థాయిలో మద్దతు తెలుపుతూ, సహాయ సహకారాలు 24/7 అందిస్తుందని ఈ సందర్భంగా ఆ పార్టీ అధినేత జై భీమ్ శ్రీనివాస్ తెలిపారు తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ కార్యకర్తలు , నాయకులు మరియు మిత్రులు, శ్రేయోభిలాషులు అందరూ నందిగామ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన మొండితోక జగన్మోహన్ రావు కి ఓటు వేసి, అఖండమైన విజయాన్ని చేకూర్చవలసిందిగా జై భీమ్ శ్రీనివాసు కోరారు.

## పోలింగ్ స్టేషనులను పరిశీలించిన అబ్జర్వర్ నరేందర్ సింగ్

నందిగామ, మే 2, మేజర్ న్యూస్:రిటర్నింగ్ అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి నందిగామ, ఏ.రవీంద్రరావు ఆధ్వర్యంలో నందిగామ పట్టణం కె.వి.ఆర్ కళాశాల నందు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నియోజకవర్గ



సాధారణ ఎన్నికలకు సంబంధించి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను కమీషనింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమమును నందిగామ జనరల్ అబ్జర్వర్ నరేందర్ సింగ్ బాలి ఐఏఎస్ పరిశీలించారు. అనంతరం కంచికచర్ల మండలంలోని పరిటాల కంచికచర్ల మరియు కేసర గ్రామాలలో గల పోలింగ్ స్టేషనులను మరియు నందిగామ మండలం ఐతవరం, అంబారుపేట మరియు నందిగామ పట్టణంలో గల పోలింగ్ స్టేషనులను పరిశీలించి పరిశీలించారు.

## దీవించండి ,ఆశీర్వదించండి, ఓటు వేసి గెలిపించండి

### జడ్పీ చైర్మన్ హారిక

పెదన ,మేజర్ న్యూస్బీ ప్రజాసేవలోనే నిత్యము ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న తన భర్త ముప్పాల రమేష్( రాము) ను దీవించమని, ఆశీర్వదించమని, ఓటు వేసి గెలిపించాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పల హారిక ఓటర్లను కోరారు. ఈ మేరకు ప్రజా దీవెన కార్యక్రమంలో ఉప్పాల హారిక విస్తృతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా దీవెన" కార్యక్రమం నిర్వహిస్తూ ప్రతి గడప గడపకూ వెళ్లి కరపత్రం పంపిణీ చేస్తూ ప్రతి ఒక్కరిని మర్యాదపూర్వకంగా కలిసి మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి పెదన నియోజకవర్గ శాసనసభ్యుడిగా ఉప్పాల రాము మరియు మచిలీపట్నం పార్లమెంట్ సభ్యునిగా సింహాద్రి చంద్రశేఖర్ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండలం ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వైసీపీ జెండా పేద ప్రజలకు అండ-ఉప్పల రాము

కృత్తివెన్ను మే 2 మేజర్ న్యూస్. వైసీపీ జెండా పేద ప్రజలకు అండ అని పెడన నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రమేష్ ( రాము) భరోసా ఇచ్చారు. గురువారం మండల పరిధిలోని



నిడమర్రు పంచాయతీ నుంచి ఎన్నికల ప్రచారం, భారీ బైక్ ర్యాలీతో నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ పేద వర్గాల అభ్యున్నతి కోసమే జగనన్న పరిపాలన సాగుతుందని అన్నారు. కూటమితో ఎంతమంది కలిసి వచ్చిన మరలా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి మీ అందరి దీవెనలతో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే రోజు దగ్గర్లోనే ఉందన్నారు. ఎవరు ఎన్ని బూటకపు హామీలు ఇచ్చిన గతంలో చంద్రబాబు అండ్ కో చేసిన మోసాలను ప్రజలు గ్రహించారని తెలిపారు. మరల ప్రజలు జగనన్నకే పట్టం కడతారంటూ ధీమా వ్యక్తం చేశారు. జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రతి ఇంటికి మేలు జరిగే విధంగా అద్భుతమైన పరిపాలన అందించారని అందుకే ఈరోజు ప్రజలు ఎంతో ఆదరిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఒకప్పుడు జగన్మోహన్ రెడ్డి అందించే సంక్షేమ పథకాలను చూసి మరో శ్రీలంక అని వ్యాఖ్యానించిన వారే జగన్ కంటే ఎక్కువ చేస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వాళ్లు చేస్తే నీతి పక్క వారు చేస్తే దుర్నీతి అనే విధంగా



చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. మే 13న జరగబోయే ఈ మహా సంగ్రామంలో మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి పెడన శాసనసభ్యులుగా నన్ను, మచిలీపట్నం పార్లమెంటు సభ్యునిగా సింహాద్రి చంద్రశేఖర్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఒర్లగొందితిప్ప మొదలుకొని దోమనగుంది, చందాల, మాట్లం, గరిసిపూడి, సీతనపల్లి, కృత్తివెన్ను, కొమళ్ళపూడి, నీలిపూడి, మునిపెడ, చెరుకుమిల్లి, ఎండపల్లి తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూనసాని గరుడ ప్రసాద్, జడ్పిటిసి మైల రత్నకుమారి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లాటి గంగాధర్, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పిన్నెంటి మహేష్, వైసీపీ మండల కన్వీనర్ వైదాని వెంకటరాజు, సచివాలయాల కన్వీనర్ కొక్కిలిగడ్డ బాపూజీ, స్కిల్ డెవలప్మెంట్ డైరెక్టర్ జెల్లా భూపతి,ఉప ఎంపిపి సత్యనారాయణ,సర్పంచులు కొల్లాటి రాజు, నాగిడి నాగార్జున, పిన్నింటి ప్రభూజి, పట్టపు సీతా మహాలక్ష్మి శ్రీనివాసరావు,కూనసాని సునీత శ్రీనివాసరావు, మండల మహిళా కన్వీనర్ జెన్యావుల ఝాన్సీ, ఈదా జాన్ కిషోర్, చింతల మోజేష్,తమ్ము ఏడుకొండలు, ఆకన సాయి, పులగం రాము, శ్రీను, ముంద్రు నవీన్, పాలపర్తి జాన్ రత్నం, పట్టపు నాగేశ్వరరావు, వట్టుకూటి విశ్వేశ్వరరావు పెదసింగు దావీదు, వీరబాబు , శేఖర్, పెదసింగు చిన్న, పిన్నెంటి విశ్వేశ్వరరావు పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి గెలుపు తథ్యం

### నందమూరి రామకృష్ణ

గన్నవరం,(ఉంగుటూరు), మే 2, మేజర్ న్యూస్:టీడీపీ-జనసేన-బి.జె.పి గన్నవరం నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ముఖ్య అతిథిగా నందమూరి రామకృష్ణ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. గురువారం సాయంత్రం ఉంగుటూరు మండలం మానికొండ, తరిగొప్పల, వెంపాడు గ్రామాల్లో జన ప్రభంజనం మధ్య ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక ప్రజలతో మమేకం అవుతూ వారి సమస్యలను వింటూ పరిష్కార మార్గాలను అన్వేషిస్తూ ఎన్నికల ప్రచారం ముందుకు సాగింది. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న టీడీపీ, జనసేన, బి.జె.పి శ్రేణులు పెద్ద ఎత్తున ప్రచారానికి హాజరయ్యారు. రాబోయే ఎన్డీయే కూటమి సంకీర్ణ ప్రభుత్వంలో ప్రజలకు అందించనున్న పథకాలను,గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి యార్లగడ్డ ప్రత్యేకంగా రూపొందించిన సూపర్ సిక్స్ ప్రణాళికను తెలియజేస్తూ ముద్రించిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని, సమాజంలో ప్రతి పౌరుడు భాధ్యతతో ఆలోచించి తమ ఓటు హక్కును ఉపయోగించుకోవాలని కోరారు. పతనమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా చేయగల సమర్థుడు నారా చంద్రబాబునాయుడని ఆయన్ను తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రి చేయాల్సిన భాధ్యత ప్రజలపై ఉందని తెలిపారు. ఆడబిడ్డలకు అండగా ఉండేందుకు 18 సం?లు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ. 1500, తల్లికి వందనం కింద చదువుతున్న ప్రతి చిన్నారికి సంవత్సరానికి రూ. 15 వేలు, ప్రతి పేదకుటుంబానికి సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్లు, అవ్వతాతలకు ఎప్రియల్ నెలనుండే నెలకు రూ. 4000 పింఛన్లు, నిరుద్యోగ యువతకు సంవత్సరానికి 4 లక్షల ఉద్యోగ, ఉపాది అవకాశాల కల్పన తదితర పథకాలను ఎటువంటి వివక్ష లేకుండా అందించి పేద ప్రజలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. గన్నవరం నియోజకవర్గంలోని పేదలను గుర్తించి 15 వేల మందికి ఇళ్ల స్థలాలను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ హక్కులను కాపాడటానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని, రాజ్యాంగం వారికి కల్పించిన హక్కులను చట్టబద్దంగా అమలు చేసి సాధికార సంక్షేమాన్ని అందిస్తామని యార్లగడ్డ భరోసా ఇచ్చారు. పారిశ్రామిక రంగానికి



అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి యువతకు ఉద్యోగం, ఉపాది కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. చంద్రబాబునాయుడుకి సంపద సృష్టించగల సమర్థత ఉందని, స్పష్టమైన విజన్ ఉన్న నాయకుడని, యువత కలల సౌధాన్ని నిర్మించడం అలాంటి నాయకత్వానికే సాధ్యం అని స్పష్టం చేశారు. నవ్యాంధ్రప్రదేశ్ సన్ రైజ్ ఆంధ్రప్రదేశ్ గా నిలవాలంటే మళ్లీ చంద్రబాబు నాయుడు సారధ్యంలోనే సాధ్యం అవుతుందన్నారు. ప్రజలందరూ ఎన్డీయే కూటమికి మద్దతు పలికి సైకిల్ గుర్తుకు ఓటు వేసి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి అహర్నిశలు కృషిచేసే తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని ఓటర్లను అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆరుమల్ల వెంకట కృష్ణారెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు మండవ రమ్య,ఆరికట్ల రవికుమార్ ఎడ్లపల్లి సాయి , బెజవాడ నాగేశ్వరావు,ఐనంపూడి భువనేష్ ,షేక్ అజీజ్, వత్తికూటి కిషోర్, బడుగు కిషోర్,రహీమ్ భాష, రాసూల్, నజీర్ అబ్దుల్లా, భాషి, మొహ్మద్, అల్లా భక్షు, సుబని,దాసరి రవళి, తోట పండు,పాతూరి రాజ్ కుమార్, లాబాను, పాల్గొన్నారు.

# వైయస్సార్ కాలనీలో వైసీపీ అభ్యర్థి సర్నాల ఎన్నికల ప్రచారం

విజయవాడ రూరల్, మేజర్ న్యూస్:మండల పరిధి వైఎస్ఆర్ కాలనీలో గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మైలవరం నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి సర్నాల తిరుపతి రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా తిరుపతి రావు మాట్లాడుతూ ఈ వైఎస్ఆర్ కాలనీకి త్రాగు నీరును, డ్రైనేజీ సిస్టమును డెవలప్ చేసేటువంటి బాధ్యత నేను తీసుకుంటానని, గతంలో చేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఎక్కడ పేద ప్రజల సమస్యను పట్టించుకోలేదని, ఇక్కడ త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చేస్తానని తెలిపారు. తాగునీటికి,డ్రైనేజీ సిస్టమ్ కు ఎటువంటి ఇబ్బంది లేకుండా జగన్మోహన్ రెడ్డియొక్క ఆశీస్సులతో వైఎస్ఆర్ కాలనీ అభివృద్ధి చేస్తారని,మే 13 వ తారీకున జరగనున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకే వేసి, జగనన్న మళ్ళీ ముఖ్యమంత్రి చేసుకోవాలని,ఎంపీ కేసినేని నాని ని కూడా గెలిపించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపినాయకులు, కార్యకర్తలు, అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా నూకానమ్మ

నందిగామ, మే 2, మేజర్ న్యూస్:రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గా బీసీ ఉద్యమ నేత, రాష్ట్ర బి సి సంక్షేమ సంగం అధ్యక్షురాలు యలగాల నూకానమ్మ



నియమింపబడ్డారు. గురువారం నాడు నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్ మరియు నియోజకవర్గంలోని పలువురు నాయకులు నాయకులు నూకాలమ్మ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## దేవినేని అవినాష్ ను గెలిపిదాం-డిప్యూటీ మేయర్ దుర్గ

విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్:విజయవాడ తూర్పు నియోజకవర్గం వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ కు ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి దేవినేని అవినాశ్ ను గెలుపిదాం అని డిప్యూటీ మేయర్ బెల్లం,దుర్గ,పేర్కొన్నారు.గురువారం విజయవాడ తూర్పు నియోజకవర్గ పరిధిలోని రామాలింగేశ్వర నగర్ 15 వ డివిజన్ లో, రఘు రోడ్డు గులాబీ తోట గులాబీ రోడ్, గణేష్ రోడ్డు, ఎర్ర పోతు రాజారావు స్ట్రీట్, విమానం



డాబా రోడ్డు, ప్రాంతంలో స్థానిక సీనియర్ నాయకులు మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చెల్లారావు , వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి విజయవాడ డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ గడప గడపకి వెళ్లి ఈ నాలుగున్నర ఏళ్ల జగనన్న ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల గురుంచి వివరించి,చేసిన మంచిని చూసి రాబోయే ఎన్నికల్లో యం.అల్.ఏ దేవినేని అవినాష్,ఎంపీ కేశినేని శ్రీనివాస్ ఓటు వేయాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చెల్లారావు, డివిజన్ ప్రెసిడెంట్, వెంకటరెడ్డి,కాటూరి మోహన్రావు, భుజంగరావు, రామలక్ష్మణ్, దశరథ రామయ్య, సుబ్రహ్మణ్యం,హరీష్ , రవి, నవీన్ ,మాదాసు భాను, మురళి, చిన్న, వేట నాని, సూరి,సత్యనారాయణ,కామేష్ , వెంకట్, భద్రయ్య, దుర్గారావు,నాగభూషణ్,శీను, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## దేవినేని క్రాంతి,కేశినేని హైమా ఎన్నికల ప్రచారం

విజయవాడ తూర్పు , మేజర్ న్యూస్:విజయవాడ తూర్పు నియోజకవర్గ పరిధిసిలోని రాణిగారి తోట 17 వ డివిజన్,తారకరామ నగర్ కట్ట ప్రాంతాలలో దేవినేని క్రాంతి మరియు కేశినేని హైమ గురు వారం వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి కి వెళ్లి ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల గురుంచి వివరించి,2024 వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆధికారం లోకి వచ్చిన వెంటనే తూర్పు నియోజకవర్గంలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను మ్యానిఫెస్టో కరపత్రాలు అందించి,ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలని ప్రజలను అభ్యర్థించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరత్నాలు పక్కగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళుతున్న ఏకైక ముఖ్యమంత్రి సీఎం జగన్ అని, సీఎం జగన్ సహకారంతో నియోజకవర్గంలో అన్ని డివిజన్లు అభివృద్ధి చేస్తున్న దేవినేని అవినాష్ రాబోయే ఎన్నికల్లో విజయం సాధించడం తధ్యమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో 17 వ డివిజన్ కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు,వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# 13న వైసీపీకి గుణపాఠం చెబుతామంటున్న ప్రజలు

### 7వ డివిజన్లో ఎన్నికల ప్రచారంలో గద్దె రాజేష్, గద్దె క్రాంతి

విజయవాడ తూర్పు , మేజర్ న్యూస్ : సంక్షేమం, అభివృద్ధి చేస్తాను ఒక్క ఛాన్స్ ఇవ్వండంటూ తమను అడిగిన జగన్మోహన్రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక ఇబ్బందులు పెట్టారని, అందువల్ల ఈ నెల 13వ తేదిన జరిగే ఎన్నికల్లో జగన్ కు సరైన బుద్ధి చెబుతామని ప్రజలు చెబుతున్నారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తనయులు గద్దె రాజేష్, గద్దె క్రాంతి అన్నారు.తూర్పు నియోజకవర్గ పరిధిలోని 7వ డివిజన్ పరిధిలోని మొగల్రాజపురంలోని మధుగార్డెన్స్ ఏరియాలో గురువారం ఉదయం గద్దె రామమోహన్ తనయులు గద్దె రాజేష్, గద్దె క్రాంతి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనసేన, బీజేపీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్ళి చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాల గురించి, వాటి వల్ల జరిగే లబ్దిని గురించి విపులంగా కరపత్రాలను అందచేసి వివరించారు.ఈ సందర్భంగా గద్దె రాజేష్ మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ ఎన్నికల ముందు అడిగిన జగన్ కు ఆ ఛాన్స్ ఇచ్చామని, మళ్ళీ జగన్ కు ఓటు వేసే అవకాశం లేదని ప్రజలు స్వచ్ఛందంగా తమ దగ్గరకు వచ్చి చెబుతున్నారని అన్నారు. అభివృద్ధి చేస్తానన్న జగన్మోహన్రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మార్చారని చెప్పారు. యువతకు



ఉద్యోగాలు లేవని, కల్తీ మద్యం తాగి ఐదు లక్షల మంది మరణించడం, 33 వేల మంది మహిళలు మిస్సింగ్ అవడం ఇవన్నీ జగన్మోహన్రెడ్డి పాలనలో జరిగిన సంఘటనలేనని చెప్పారు. జగన్కు మరోకసారి ఛాన్స్ ఇస్తే రాష్ట్రంలో ఇంతకంటే దారుణాలు మరిన్ని జరగుతాయని ప్రజలు భయపడుతున్నారని అన్నారు.గద్దె క్రాంతి మాట్లాడుతూ జగన్మోహన్రెడ్డి పాలన వల్ల రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని భర్తీ చేయాలంటూ, అనుభవం, సమర్థత ఉన్న చంద్రబాబునాయుడు లాంటి నాయకుడు మళ్ళీ ముఖ్యమంత్రి కావాల్సిందేనని అన్నారు. చంద్రబాబునాయుడు హాయంలో జరిగిన అభివృద్ధి, జగన్మోహన్రెడ్డి పాలనలో జరిగిన నష్టాన్ని ప్రజలు ఒక సారి గుర్తు చేసుకోవాలని చెప్పారు. చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాన్, బీజేపీ ప్రకటించిన ఉమ్మడి మ్యానిఫెస్టో వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. ఈ నెల 13వ తేదిన జరగనున్న ఎన్నికల్లో జనసేన, బీజేపీ బలపరిచిన తూర్పు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహనకు, ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో గుమ్మడి గురుప్రసాద్, పటమట సతీష్ చంద్ర, దోమకొండ అశోక్, దోమకొండ జ్యోతి రత్నాకర్, దయాల శిరీష గాంధీ, పెనుగొండ శ్రీనివాస్, పెరవలి శివకుమార్, వసంత రాయులు, రేపాలకు శ్రీనివాస్, మాడల మల్లిఖార్జున, శివలక్ష్మి, జాస్తి సుష్మ, సుజాత తదితరులు ఉన్నారు.

# ఇంటివద్ద ఓటింగ్ నిర్వహిస్తున్న ఎన్నికల సిబ్బంది

### పుచ్చగడ్డలో హోమ్ ఓటింగ్ పరిశీలించిన జిల్లా కలెక్టర్

చల్లపల్లి మేజర్ న్యూస్ , ఏప్రిల్ 2: జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ గురువారం సాయంత్రం చల్లపల్లి మండలం పుచ్చగడ్డలో హోమ్ ఓటింగ్ నిర్వహణ తీరును పరిశీలించారు. గ్రామంలోని పీడబ్ల్యుడీ ఓటర్ గొరిపర్తి బుజ్జి ఇంటి వద్ద హోమ్ ఓటింగ్ బృందం నిర్వహిస్తున్న ఓటింగ్ను పరిశీలించి వారికి తగు సూచనలు చేశారు. ఎన్నికల నిబంధనల మేరకు ఓటరు డిక్లరేషన్ తీసుకోవాలనీ, బ్యాలట్ నెంబరు, వోటర్ సీరియల్ కరెక్టుగా వేయాలనీ, సీక్రసీ ఆఫ్ ఓటింగ్ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 85 ప్లస్ వయస్సు గలవారు, దివ్యాంగులు, పోలింగ్ బూతు వచ్చి ఓటువేయలేని స్థితిలో ఉన్నవారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించటం జరిగిందనీ, ఈ సౌకర్యాన్ని వారు సక్రమంగా వినియోగించుకునేలా హోమ్ ఓటింగ్ బృందాలు కృషిచేయాలన్నారు. అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలో హోమ్ ఓటింగ్ కు అర్హత కలిగిన 407 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వారి ఇంటి వద్దనే హోమ్ ఓటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చల్లపల్లి మండలంలో గురువారం 10మంది. ఓటర్లకు హోమ్ ఓటింగ్ నిర్వహించారు. పీవో పోలవరపు



జయంతి, ఏపీవో యార్లగడ్డ శ్రీనివాసరావు, మైక్రో అబ్జర్వర్ కె.సురేంద్రబాబు, తహసీల్దార్ బి. సుమతి, ఆర్ఐ జివిఎస్ఆర్.కృష్ణమోహన్, వీఆర్వో కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి మేలు జరిగిందంటేనే ఓటు వేయండి

### పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు

కంచికచర్ల మే 2 మేజర్ న్యూస్: గడప గడపకు మంచి జరిగిందని అనిపిస్తేనే ఓటు వేయండి అని ధైర్యంగా అడగండి అని చెప్పిన దమ్మున్న సిఎం వైఎస్ జగన్ అని పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు కొనియాడారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రచారం లో భాగంగా గురువారం నాడు కంచికచర్ల అరుంధతి కాలనీలో సురేష్ ఎన్నికల ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మేనిఫెస్టో ను ఒక బైబిలు, ఖురాన్ పవిత్ర గ్రంథం గా భావించి నూటికి 98 శాతం సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఇంటింటికీ తిరుగుతూ వైఎస్ఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు నందిగామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ మొండితోక జగన్మోహనరావు కి పార్లమెంటు అభ్యర్థి కేశినేని నాని కి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.మన నందిగామ నియోజకవర్గం మరింతగా అభివృద్ధి చెందలన్న, మనం మన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు మరల అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను



అభ్యర్థించారు. ఒక్క సారి ప్రజలు ఆలోచించండి ఎవరు మంచి చేసారో వారికి మీరు ఓటు రూపం లో చూపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు మాడుగుల మధు, మార్కెటింగ్ యార్డ్ వైస్ చైర్మన్ మాడుగుల శంకర్ శేషం వాసు మాడుగుల ఆంజనేయులు మాడుగుల సామియోలు, శేషం మధు, గొర్రెపాటి సతీష్ మొగులూరి జగన్, గద్దల మహేష్ మేకల బాబు అమర్లపూడి యోహాను, తంగిరాల సుజీని, అమర్లపూడి వెంకట్రావు, అమర్లపూడి వెంకటేశ్వరరావు, దేవరకొండ గురవయ్య నారిశెట్టి శ్రీను మురిమురి పాండురంగారావు ఉప్పు స్వామి, దేవి రెడ్డి శ్రీనివాసరావు, మాడుగుల శ్రీనివాస్, గంధ్రి ఆదిత్య దేవిరెడ్డి శ్రీనివాసరావు,పొన్నపల్లి శ్రీనివాసరావు, 324, దేవి రెడ్డి లక్ష్మీనారాయణ ఆకుల రామారావు, దేవి రెడ్డి విఘ్నేశ్వర రావు,దాదె బుచ్చిబాబు యర్రంశెట్టి బాలయ్య బడేటి మల్లీ మండల శివ మంగినేని వెంకట్రామయ్య బొక్కిసం కోటేశ్వరరావు, సూదుల నారాయణ,నల్లగంగుల వీరబాబు పొన్నపూల శ్రీనివాసరావు, దాసరి రాము, గుగులోత్ శివనాయక్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### అవ్వాతాతల ఉసురు తగిలి "చంద్రబాబు ,గద్దె రామ్మోహన్"

# ఓట్ల తుపాన్ లో కోట్టుక పోవటం ఖాయం

**-13 వ తేది వరకే ఎమ్మెల్యే పదవి లో గద్దె రామ్మోహన్ ఉండేది**

**-తూర్పు నియోజక వర్గం లో వైసిపి గెలుపు పక్కా**

**-వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్**

విజయవాడ తూర్పు , మేజర్ న్యూస్:విజయవాడ తూర్పు నియోజకవర్గం లో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపును ఎవరు ఆపలేరని గెలేపు పక్క అని దేవినేని అవినాష్ స్పష్టం చేశారు. విజయవాడ తూర్పు నియోజకవర్గం గుణదల ప్రాంతం లోని 2 వ డివిజన్ లో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్, స్థానిక కార్పొరేటర్ నిర్మల కుమారి తో కలసి ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం చేస్తూ తమ అమూల్య ఓటు ను ఫ్యాన్ గుర్తు పై వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.టిడిపి మ్యాన్ పేస్తో చూసి మోసపోవద్దని ,10 సంవత్సరాల కాలం లో ఏమెల్యే గా ఉన్నా గద్దె రామ్మోహన్ నియోజక వర్గం నికి ఎమీ చేయలేదని ఆయన ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని , అభివృద్ధి వైసిపి తోనే సాధ్యమని "మే 13" తేదీన జరిగే ఎన్నికల లో "గద్దె ను ఎమ్మెల్యే గద్దె నుండి దింపాలని" నియోజకవర్గం ప్రజలకు ఆయన పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా తూర్పు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని



అవినాష్ మాట్లాడుతూ స్థానిక కార్పొరేటర్ అంబడి

పూడి నిర్మల కుమారి మరియు డివిజన్ నాయకుల సహకారంతో ఈ డివిజన్లో కూడా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేసిన ఘనత వైసిపిదే. స్వప్రయోజనాలు తప్ప ప్రజా సమస్యలు గద్దె కి పట్టవు అని ఆయన అన్నారు.ఇంకా పూర్తి స్థాయిలో వృద్ధులకు, వితంతువులకు పెన్షన్ అందలేదు. వేసే రోడ్లను కూడా ఎన్నికల కోడ్ ఉందని ఆపడం ఎంత దుర్మార్గం చర్య అని అన్నారు .పెన్షన్ అందక ఈ నెల 10 మంది చనిపోవడం బాధాకరం ఈరోజు కూడా ప్రతి బ్యాంకు దగ్గర అనేకమైన ఇబ్బందికర పరిస్థితుల్లో అవ్వ తాతలు ఉన్నారు. కేవలం గద్దె రమేష్ కోసమే గద్దె రామ్మోహన్ పోటీ చేస్తున్నాడు. కొండ ప్రాంత ప్రజలకు నిజంగా సేవ చేసింది వైసీపీ పార్టీ రానున్న ఎన్నికలలో ఎంపీగా కేసినేని శ్రీనివాస్, నాని ని నన్ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరుకుంటున్నాను ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసారు.

# జగన్ మోహన్ రెడ్డి జనం గుండెల్లో గూడు కట్టుకున్నారు

ఫోటోరైటప్: 2ఎంటిఎం6

మచిలీపట్నం : చంద్రబాబు, మోదీ, పవన్ కూటమి రాష్ట్రాన్ని ఉద్ధరిస్తామన్నారు. జగన్ మోహన్ రెడ్డి జనం గుండెల్లో గూడు కట్టుకున్నారు అని పేర్ని నాని అన్నారు. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో



మాజీ మంత్రి పేర్ని నాని మాట్లాడుతూ చంద్రబాబు ముగ్గురు ఫోటోలతో కూటమి అని బయల్దేరారు అని, మేనిఫెస్టో నాటికి మూడు ఫోటోలు కాస్తా రెండు ఫోటోలయ్యాయి అన్నారు. సూపర్ 6 అని ఇంటింటికీ పామ్ ప్లేట్లు పంచారు. ఇప్పుడేమో మేనిఫెస్టోకు బీజేపీ ఆర్థిక అనుమతులు లేవంటున్నారు. చంద్రబాబు ఇచ్చిన ప్రకటనల్లో ఇప్పుడు పవన్ ఫోటో మాయం చేశాడు. చంద్రబాబు మేనిఫెస్టోలో ఫోటోలతో పాటు హామీలు కూడా ఒక్కొక్కటి మాయమవుతున్నాయి అని అన్నారు. నాలుగు వేల పెన్షన్ అని ఇంటింటికీ తిరిగి ఊదరగొట్టారు ఇప్పుడు సూపర్ సిక్స్ నుంచి చివరి పేజీలోకి పోయింది. ఈరోజు ఇచ్చిన ప్రకటనలో అసలు పెన్షనే లేకుండా ఎత్తేశారు. గతంలో ఓట్లయ్యాక చంద్రబాబు మోసం చేసేవాడు. ఇప్పుడు ఓట్లు అవ్వకుండానే మోసం మొదలైపోయింది అన్నారు. 1994లో ఎన్టీఆర్ మేనిఫెస్టోలో రెండు రూపాయల కేజీ బియ్యం పెట్టారు. 1997లో ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడిచి కేజీ బియ్యాన్ని ఐదున్నర చేశాడు. ఎన్టీఆర్ పెట్టిన మద్యపాన నిషేదాన్ని ఎత్తేశాడు. 1999 మేనిఫెస్టోలో 10 లక్షల ఉద్యోగాలిస్తా...ఎంతమందికి ఉద్యోగాలిచ్చావ్ కుటీర పరిశ్రమలకు సహకారం అందిస్తా అన్నావ్ ఇచ్చావా అని, మోదీ...పవన్ చంద్రబాబు ఆటలో అరటిపళ్లే ప్రజలారా చంద్రబాబుతో తస్మాత్ జాగ్రత్త అని అన్నారు. జనసేన వాళ్లు చంద్రబాబు నక్క జిత్తులు తెలుసుకోవాలి అన్నారు. జగన్ అంటే ఒక నడిచే నమ్మకం అన్నారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబుకు తెడ్డు కాల్చి కచ్చితంగా వాతపెట్టబోతున్నారు అని అన్నారు.

# ఎన్డీయే అభ్యర్థుల్ని గెలిపించి చీకటి పాలన నుంచి విముక్తులవుదాం

**-కేశినేని జానకి లక్ష్మీ**

**-28వ డివిజన్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం**

విజయవాడ, మేజర్ న్యూస్ : జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం ముప్పై ఏళ్ల వెనక్కి వెళ్లిపోయింది. యువత కి ఉద్యోగాలు లేవు. అన్న క్యాంటీన్లు రద్దు చేసి పేద కడుపు కొట్టాడు. ఉచిత ఇసుక విధానం తీసివేసి భవన నిర్మాణ కార్మికులకి పనులు లేకుండా చేశాడు. అమరావతి నిర్మాణం నిలిపివేసి రాష్ట్ర అభివృద్ధితో వ్యాపార రంగాన్ని దెబ్బతిశాడు.మొత్తంగా రాష్ట్రాన్ని చీకటి మయం చేశాడు. ఈ చీకటి పాలన నుంచి విముక్తి కావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని కేశినేని శ్రీదేవి అన్నారు. బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు గెలుపు కోరుతూ 28వ డివిజన్ భాను నగర్ ప్రాంతం లో కేశినేని శివనాథ్ సతీమణి కేశినేని జానకి లక్ష్మీ గురువారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టిడిపి,జనసేన ఉమ్మడి మ్యానిఫేస్టో లోని సంక్షేమ పథకాలు, చేపట్టబోయే అభివృద్ధి పథకాల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా కేశినేని జానకి లక్ష్మీ మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి పథాన నడవాలన్నా, వారు సంక్షేమాన్ని సమర్థంగా అందుకోవాలన్నా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అధికారంలోకి వస్తేనే సాధ్యం అవుతుందన్నారు. రాష్ట్రంలో సంపద సృష్టించి రాష్ట్ర అభివృద్ధితోపాటు, యువత భవిష్యత్తు తీర్చిదిద్దాలంటే ఆ సమర్ధత, సామర్థ్యం చంద్రబాబుకే వున్నాయని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. ప్రజలందరూ వారి రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి...ఎంపిగా కేశినేని శివనాథ్ ను, ఎమ్మెల్యేగా బొండా ఉమామహేశ్వరరావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

చంద్రబాబు నాయకత్వంలోనే మహిళాభివృద్ధి జరగుతుంది. జగన్ పాలనలో మహిళలకు అన్యాయమే జరిగిందని కేశినేని జానకీ లక్ష్మీ అన్నారు బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్, బొండా ఉమామహేశ్వరరావు సతీమణులు కేశినేని శివనాథ్, బొండా సుజాత వాంబే కాలనీలో మహిళలతో సమావేశం నిర్వహించారు. మహిళాభివృద్ధి కి కోసం సూపర్ సిక్స్ పథకాల్లో చంద్రబాబు అమలు చేయబోయే సంక్షేమం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ కార్పొరేటర్ వీరమాచినేని లలిత, డివిజన్ ప్రెసిడెంట్ శ్రీను, సెక్రటరీ పవన్, జోగినాయుడు, ధనలక్ష్మీ, భారతిలతోపాటు టిడిపి,బిజెపి,జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కూటమి కూసాలు కదలడం ఖాయం

### ఎమ్మెల్యే అనిల్ కుమార్

మొవ్వ మేజర్ న్యూస్: ఈనెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల కూటమి కూసాలు కదలడం ఖాయమని స్థానిక శాసనసభ్యులు, పామర్రు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కైలే. అనిల్ కుమార్%ఎ% అన్నారు. గురువారం మండల పరిధిలోని నిడుమోలు, మంత్రి పాలెం, అవిరిపూడి, చిన్న ముత్తేవి, కారకంపాడు, అయ్యంకి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ గత 2014 ఎన్నికల్లో ఈ మూడు పార్టీల కూటమి 650 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ప్రజలను మోసం చేశారని అన్నారు. తిరుపతి వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఈ కూటమి సారదులే ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హోదా ఒకరు ఐదు సంవత్సరాలు, మరొకరు 10 సంవత్సరాలు, ఇంకొకరు 15 సంవత్సరాల అంటూ ప్రగల్బాలు పలికిన నేతలు అధికారంలోకి వచ్చాక ప్రత్యేక హోదాను మరిచి ప్రత్యేక ప్యాకేజీకి ప్రాకులాడారని విమర్శించారు. అబద్దాల హామీలతో ఎన్నికల్లోకి వస్తున్నారని ఈ కూటమిని రాష్ట్ర ప్రజలు ఎవరూ నమ్మి మోసపోవద్దని ఏదో పలికారు హితవు పలికారు. రైతు, డ్వాక్రా సంఘాల అక్క చెల్లెమ్మల రుణమాఫీని చేస్తామని హామీలు ఇచ్చి హామీ నిలబెట్టుకోకుండా రైతులను డ్వాక్రా సంఘాలను మోసం చేసిన విషయం రాష్ట్ర ప్రజలు ప్రజలకు గుర్తుందన్నారు. రాష్ట్రంలో పేద ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలంటే జగన్మోహన్ రెడ్డి పాలనతోనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాలు గడచిన ఐదు సంవత్సరాలు జగన్మోహన్ రెడ్డి పాలనలో ఎంతో అభివృద్ధి చెందాయని అన్నారు.



## సీఎం జగనన్నతోనే పేదలకు మేలు: విమల భాను

జగ్గయ్యపేట: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో పేద మధ్యతరగతి వర్గాల సంక్షేమంతో పాటు విద్యా, వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు చేశారని, నాడు నేడు పదకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మార్చారని ప్రైవేటు స్కూళ్లకు దీటుగా సర్కార్ స్కూళ్లను తీర్చిదిద్దాలని, అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని



చర్యలు తీసుకున్నారని కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందిస్తున్నారని విమలభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలభాను అన్నారు.

జగ్గయ్యపేట పట్టణంలోని చింతల తోపు నందు విమలభాను ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జగనన్న అందించిన సంక్షేమాన్ని తెలియపరుస్తూ, ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా కేశినేని నాని ని, ఎమ్మెల్యేగా ఉదయభాను ని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు 100వ వర్ధంతి

మచిలీపట్నం : అల్లూరి సీతారామరాజు 100వ వర్ధంతి సదస్సులో భాగంగా గురువారం మచిలీపట్నం లో నీ బస్టాండ్ సెంటర్ లో గల చిత్ర కల సంసద్ హాల్ లో సభ నిర్వహించారు. ఈ సందార్భంగా విక్షణం సీనియర్ విలేకరి ఎన్ వేణుగోపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ మరియు ప్రగల హక్కులను కాల రాస్తున్నాయని, ప్రజలు తమ హక్కులకోసం ప్రజాస్వామ్య బద్ధంగా గా పోరాడాలని అన్నారు. అలాగే ఇాాజుజ రాష్ట్ర కార్యదర్శి సీనియర్ న్యాయవాది చిలుక చంద్ర శేఖర్ మాట్లాడుతూ కార్పొరేటుకరణ, ఆదివాసుల పై దాడి, మిలటరీ కరణ పై ప్రజలు ఎందుకు వ్యతిరేకించాలో వివరించారు. మచిలీపట్నం బార్ అససియేషన్ జనరల్ సెక్రటరీ సిద్దినేని సత్య సాయి బాబా మాట్లాడుతూ ప్రొఫెసర్ సాయిబాబా కేసు లో చివరికి న్యాయమే గెలిచిన్నారు.అలాగే న్యాయవాది వెంకట్ మాట్లాడుతూ ఎలెక్టోరల్ బాండ్స్ వ్యవస్థ నీ వివరించి ఆ స్కాం వివరాలు తెలిపి ఖండించారు. ఆదివాసీలపై దాడి నీ వివరిస్తున్న పుస్తకం "దేశం లో ఫాసిజం" అనే పుస్తకాన్ని వేణుగోపాల్ అవిష్కరించారు. ఈ సభ లో సిపిఎం సీనియర్ నాయకులు శర్మ, న్యాయవాది నున్న అరవింద్, రాష్ట్ర నాయకులు వైవి, క్రాంతి కుమార్, ప్రసాద్, బల సాయి, ంబలంప్తుఅలవ ంశీఙలవ్ఎ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటేనే మహిళలకు రక్షణ

### -కేశినేని జానకి లక్ష్మీ
### -30వ డివిజన్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం

విజయవాడ, మేజర్‌న్యూస్: ఐదేళ్ల జగన్ పాలనలో మహిళలకు భద్రత లేకుండా పోయింది. కొన్ని వేలమంది అదృశ్యం అయ్యారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ వాడకం విచ్చల విడిగా పెరిగిపోయి..మహిళలకు రక్షణ కరువైంది. రాష్ట్రం మత్తుమందు రహితంగా కావాలంటే చంద్రబాబు అధికారంలోకి రావాలి. అప్పుడే మహిళలకు రక్షణ, భద్రత వుంటుందని కేశినేని జానకి లక్ష్మీ అన్నారు.

బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని



శివనాథ్, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు గెలుపు కోరుతూ 30వ డివిజన్ రామకృష్ణపురంలోని వెంకటేశ్వరస్వామి గుడి దగ్గర నుంచి ఐదో లైన్ వరకు కేశినేని శివనాథ్ సతీమణి కేశినేని జానకి లక్ష్మీ గురువారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు అందజేసి... ఎన్డీయే కూటమి అధికారంలో రాగానే చంద్రబాబు అమలు



చేయబోయే సంక్షేమ పథకాలు వివరించారు. ప్రతిఒక్కరు రెండు ఓట్లు సైకిల్ గుర్తు పై వేయాలనికోరారు. ఈ సందర్భంగా జానకి లక్ష్మీ మాట్లాడుతూ చంద్రబాబు మహిళ పక్షపాతి అన్నారు. అందుకే టిడిపి మేనిఫెస్టోలో మహిళ సంక్షేమం కోసం ఆడబిడ్డ నిధి, తల్లివందనం, ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు వంటి ఎన్నో పథకాలకు ప్రాధాన్యత ఇవ్వటం జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వం లబ్ధి దారుల సంఖ్య తగ్గించేందుకు పథకాల్లో కోతలు విధిస్తూ పేదలను ఇబ్బందులకు గురి చేసిందన్నారు. చంద్రబాబు నాయుడు అర్హులైన అందరికీ పథకాలు అందజేస్తారని తెలియజేశారు.ఓటర్లు అందరూ వారి రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి...ఎంపిగా కేశినేని శివనాథ్ ను, ఎమ్మెల్యేగా బొండా ఉమామహేశ్వరరావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ చౌదరి సూర్యనారాయణ, డివిజన్ పార్టీ ఇన్ చార్జ్ గొట్టుముక్కల శేషంరాజు, డివిజన్ పార్టీ సెక్రటరీ లక్కంరాజు శ్రీనివాసరాజు, బూత్ ఇన్ చార్జ్ గరిమెళ్ల నాగమణి,లక్ష్మీ,శారద, బూత్ కన్వీనర్ వెలగపూడి శ్రీను, బిజెపి డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ వీరబాబు,



బిజెపి నాయకులు సతీష్, జనసేన నాయకులు సాయిలతో పాటు బిజెపి, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేలు చేశాను అని చెప్పే దమ్ము చంద్రబాబుకు లేదు: సామినేని

జగ్గయ్యపేట, మేజర్‌న్యూస్: నేను మీకు మేలు చేశాను. నాకు ఓటేయమని అనే అడిగే దమ్ము చంద్రబాబుకు లేదని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు.వత్సవాయి మండలం తాళ్లూరు, మాచినేనిపాలెం గ్రామాల నందు ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలో



పాల్గొని ఘన స్వాగతం పలికారు.

ఈ సంధ్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో చంద్రబాబు మరోసారి ప్రజలను మోసం చేసేందుకు ఆచరణ సాధ్యం కాదని హామీలను గుప్పిస్తున్నారని అన్నారు. ప్రజలు మోసపోతే ఇప్పుడు వస్తున్న పథకాలు అన్ని కోల్పోవడం జరుగుతుంది అన్నారు. ఇప్పటివరకు ప్రజలకు నేను ఇది చేశాను అనే చెప్పే దమ్ము చంద్రబాబుకు లేదు అన్నారు. మరో వైపు నా వలన మీ కుటుంబాలకు మేలు జరిగితేనే ఓటు వెయ్యమన్న మొనగాడు జగనన్న అని వివరించారు. అలాగే నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి



కార్యక్రమాలు చేపట్టాం కాబట్టే ప్రజల ముందుకు వచ్చి ధైర్యంగా ఓటు అడుగుతున్నాం అని అన్నారు. జగనన్న నా ఎస్టీ, నా ఎస్సీ, నా బీసీ, నా మైనార్టీ అంటూ వారిని హక్కునా చేర్చుకున్నారు అని చెప్పారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హోమ్ ఓటింగ్‌ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

పామర్రు మే 2 మేజర్ న్యూస్: జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గురువారం పామర్రు నియోజకవర్గంలో హోం ఓటింగ్ నిర్వహణ తీరు పరిశీలించారు.తొలుత కలెక్టర్ పమిడిముక్కల మండలం తాడంకిలో 85 ప్లస్ ఓటర్ రాయ సావిత్రమ్మ ఇంటి వద్ద హోమ్ ఓటింగ్ బృందం నిర్వహిస్తున్న హోం ఓటింగ్ పరిశీలించారు. ఎన్నికల నిబంధనల మేరకు ఓటరు డిక్లరేషన్ తీసుకోవాలని,



బ్యాలెట్ నెంబర్, ఓటర్ సీరియల్ కరెక్ట్ గా వేయాలని, సీక్రసీ ఆఫ్ ఓటింగ్ తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం 85 ప్లస్ వయస్సు గలవారు దివ్యాంగులు, పోలింగ్ బూత్ కు వచ్చి ఓటు వేయలేని స్థితిలో ఉన్నవారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించిందని, ఈ సౌకర్యాన్ని వారు సక్రమంగా వినియోగించుకునేలా హోం ఓటింగ్ బృందాలు కృషి చేయాలన్నారు.అనంతరం పామర్రు మార్కెట్ యార్డ్ ఆవరణలో ఎన్నికల స్ట్రాంగ్ రూమ్ కలెక్టర్ పరిశీలించి ఈవీఎం కమిషనింగ్ అంటే బ్యాలెట్ యూనిట్ లో బందరు పార్లమెంట్ బ్యాలెట్ పేపర్ సెట్ చేయడం, కంట్రోల్ యూనిట్ లో అభ్యర్థులు వారి గుర్తులు లోడ్ చేయడం వాటికి సీల్ వేయడం వంటి కార్యక్రమాన్ని పరిశీలించారు. రిటర్నింగ్ అధికారి శ్రీదేవి పామర్రు నియోజకవర్గంలో ఈవీఎం కమిషనింగ్ వివరాలు కలెక్టర్ కు తెలియజేశారు. మొవ్వ తహసిల్దారు, పోస్టల్ బ్యాలెట్ ఏ ఆర్ ఓ వెంకటలక్ష్మి, హోమ్ ఓటింగ్ బృందంలో పివో కీర్తి, మైక్రో అబ్జర్వర్ పి రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ అంటే అభివృద్ధి పురోగతి

### -ఇంటి ముందు రోడ్డు వేయించు కోలేని అసమర్థత ఎమ్మెల్యే గద్దే...
### -తూర్పు నియోజక వర్గం ఏమైనా గద్దె జాగీరా
### -గద్దే కు ఇవే ఆఖరి ఎన్నికలు
### -దేవినేని అవినాష్ వెల్లడి

విజయవాడ తూర్పు , మేజర్ న్యూస్:విజయవాడ తూర్పు నియోజక వర్గం లో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ గురు వారం నియోజక వర్గం పరిధి లోని అయ్యప్ప నగర్ 12 వ డివిజన్లో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన 12 వ డివిజన్ లో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం చేస్తూ తమ అమూల్య ఓటు ఫ్యాన్ గుర్తు పై వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.అనంతరం మీడియా తో మాట్లాడుతూ. రాష్ట్రం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రావటం ఖాయమని రాష్ట్ర లో అన్ని ప్రాంతాలు సమగ్ర అభివృద్ధి సాధించి ,అందరికీ సంక్షేమ ఫలాలు అందించిన ఘనత ఒక్క జగన్ మోహన్ రెడ్డి కి దక్కింది అన్నారు. ఈ సందర్భంగా దేవినేని అవినాష్ మాట్లాడుతూతూర్పు నియోజక వర్గం12వ డివిజన్ లో రూ.13 కోట్ల



రూపాయలతో అభివృద్ధి పూర్తి చేయటం జరిగిందనీ స్థానిక టిడిపి ఎమ్మెల్యే గద్దె ఇంటి ముందు రోడ్ కూడా జగన్ ప్రభుత్వమే వేసింది అన్నారు.డివిజన్ లో రూ.20 కోట్లతో సంక్షేమం అందాయని అందుకే ప్రతీ గడప లో జగన్ కే మా ఓటు అని హర్షం వ్యక్తం చేశారు.జగన్ ప్రభుత్వం0 అభివృద్ధి చేస్తుంటే అడ్డుకోవటానికి సిగ్గులేదా,అన్నారు.స్వప్రయోజనాలు తప్ప ప్రజా సమస్యలు గద్దె కి ఏమి పట్టవు అని ఆయన చెప్పారు.తూర్పు నియోజకవర్గం ఏమైనా గద్దె రామ్మోహన్ జాగీరా ప్రశ్నించారు.ఓటమి భయం తోనే దిగజారుడు రాజకీయాల చేయడం టిడిపి నేతలకే దక్కింది.2 సార్లు ఎమ్మెల్యే 1 సారి ఎంపీ అనుభవం అంటే ఇదేనాఏద్దేవ చేశారు.కాలనీ ల అభివృద్ధి కు స్థానిక ప్రజల కాంట్రిబ్యూషన్ అడిగింది వాస్తవం కాదా,ఇదైన నిరూపించమంటవ అని ఆయన అన్నారు.ప్రజానీకానికి మంచి చేస్తుంటే అడ్డుకోవడం దుర్మార్గంచర్య అన్నారు.ప్రజలు మీ చిల్లర చేష్టలు గమనిస్తున్నారు. రానున్న ఎన్నికలలో తూర్పు ప్రజలు తగిన బుద్ది చెపుతారని తెలిపారు.రానున్న ఎన్నికలె గద్దెకు ఆఖరి ఎన్నికలు జ్యోస్యం చెప్పరు ఇంకా పూర్తి స్థాయిలో వృద్ధులకు, వితంతువులకు పెన్షన్ అందలేదు.పెన్షన్ అందక ఈ నెల 10మంది చనిపోవడం బాధాకరం దీనికి అంతటికీ కారం చంద్రబాబు నీకృష్ట చేష్టలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# చంద్రబాబుకు, ఆయన కూటమికి ప్రజల చేతిలో తగిన గుణపాఠం తప్పదు

## ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్

విజయవాడ పశ్చిమ , మేజర్ న్యూస్:పశ్చిమ నియోజకవర్గ. 43వ డివిజన్ గడపగడప భాగంగా. ఈరోజు సాయంత్రం. స్థానిక కార్పొరేటర్. కోటి రెడ్డి ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ ప్రతి గడపకి. వెళ్లి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ వివరిస్తూ. జరగబోయే ఎన్నికల సంగ్రామంలో. గెలుపును వరించే విధంగా. ఆశీర్వదించాలని. ప్రజలను అభ్యర్థించారు. ఆసిఫ్ మీడియాతో మాట్లాడుతూ ఇవాళ అవ్వాతాతలు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, ఒంటరి మహిళలు పింఛన్ల కోసం తీవ్ర ఆందోళనకు గురవుతూ ఎదురు చూస్తుండటం ఎంతో బాధగా ఉంది. నాలుగున్నరేళ్లుగా జగనన్న ప్రభుత్వం లబ్ధిదారుల అందరి గౌరవానికి భంగం కలగకుండా సెలవు రోజు అయినా ఒకటో తేదీ ఉదయం ఆరు గంటలకే వారి ఇంటి వద్దే పింఛన్లు అందించింది. కానీ ఎన్నికల పేరుతో చంద్రబాబు తన మనిషి అయిన నిమ్మగడ్డ రమేష్ తో వాలంటీర్లపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయించి ఇవాళ మండుటెండలో ముసలివాళ్లు,



దివ్యాంగులు, ఒంటరి మహిళలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల ఉసురుపోసుకుంటున్నారు. గత నెలలో 32 మంది మృతికి కారణమయ్యాడు. పింఛనుదాల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో ఆ నెపం ప్రభుత్వం పైకి



నెట్టేందుకు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో పింఛను డబ్బులు జమ చేయవచ్చని మాట మార్చారు. అందరికీ బ్యాంక్ ఖాతాలు లేవని తెలిసి ఇప్పుడు మళ్లీ ఉద్యోగులతో పంపిణీ చేయవచ్చు కదా అని మాట మార్చాడు. ఊసరవెల్లి కంటే దారుణంగా రంగులు మారుస్తు అవ్వాతాతలను ఇబ్బంది పెడుతున్న చంద్రబాబుకు, ఆయన కూటమికి, ప్రజల చేతిలో తగిన గుణపాఠం తప్పదు. ఒకవైపు వలంటీర్లపై తీవ్ర ఆరోపణలు చేస్తూ... ఫిర్యాదు చేయించి వారిని సేవల నుంచి తొలగింపజేసి.. మరోవైపు అధికారంలోకి వస్తే వలంటీర్ల గౌరవ వేతనం పెంచి వారిని కొనసాగిస్తామని చెబుతున్నారు. ఇది చంద్రబాబు రెండుకళ్ల సిద్దాంతానికి అధికార దాహానికి నిదర్శనం.- చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు, బీజేపీ, కాంగ్రెస్ ఎన్ని కోతలు కోసినా వాలంటీర్లు గానీ, పింఛనుదారులు గానీ వారి మాటలు నమ్మరు.- కేవలం ఒక్క నెల రోజుల్లో మళ్లీ జగనన్న రెండోసారి ముఖ్యమంత్రి అవుతారు.వాలంటీర్లు మళ్లీ ప్రతి గడప వద్దే ఒకటో తేదీ ఉదయమే పించన్లు అందిస్తారు. ఈ ఒక్క నెల జాగ్రత్తగా ఉండాలని, ఎవరూ ఆందోళన చెందవద్దని పింఛనుదారులను కోరుతున్నా.- ఇక బ్యాంకులను బురిడీ కొట్టించిన ఆర్థిక నేరస్థుడు సుజనా చౌదరి.. బీజేపీ కండువా కప్పుకుని తాను టీడీపీ వాడినేనని ప్రజలను కూడా బురిడీ కొట్టిస్తున్నట్లు తెలుస్తోంది. ఆయన ఎన్ని అబద్ధాలు చెప్పినా పశ్చమ నియోజకవర్గ ప్రజలు నమ్మరు. - స్థానికుడినైన నాకే ప్రజల సంపూర్ణ మద్దతు ఉంది. సుజనా చౌదరి ఎన్ని కోట్లు కుమ్మరించినా ప్రజల మనసులో ఆయనపై ఉన్న ముద్రను, బీజేపీ రాష్ట్రానికి చేసిన ద్రోహాన్ని చెరిపివేయలేరు.

- కాబట్టి కచ్చితంగా సుజనా చౌదరికి ఘోర ఓటమి తప్పదు. అని ఆసిఫ్ తెలిపినారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో.జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్.జమల పూర్ణమ్మ.జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్. షేక్ గౌస్ మొహిద్దిన్. దుర్గగుడిధర్మకర్త.కట్టా సత్తయ్య.సీనియర్ నాయకులు నరహరిశెట్టి శ్రీహరి.పాత శివాలయం చైర్మన్. బొమ్ము మధు.కార్పొరేటర్లు. ఎండి ఇర్ఫాన్. డివిజన్ నాయకులు.. నర్సారెడ్డి. తిరుపతిరావు. సత్యనారాయణ రెడ్డి. మహేందర్ రెడ్డి. ఎగ్ బాల్. తదితర నాయకులు పాల్గొన్నారు.



# మహిళలను మరింత శక్తివంతులుగా చేసేలా టీడీపీ మ్యానిఫెస్టో

### -టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి వైపే ప్రజలు

### -9వ డివిజన్ లో ఇంటెంటికి ఎన్నికల ప్రచారంలో గద్దె అనురాధ

విజయవాడ తూర్పు ,మేజర్ న్యూస్:నారా చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్, బీజేపీ నాయకులు కలిసి విడుదల చేసిన ఉమ్మడి మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రతి కుటుంబానికి ఎంతో మేలు చేసేవిగా ఉన్నాయని కృష్ణాజిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ అన్నారు. మహిళలను మరింత శక్తి వంతులను చేసే విధంగా సంక్షేమ పథకాలు ఉన్నాయని ఆమె



చెప్పారు.గురువారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 9వ డివిజన్ పరిధిలోని వల్లూరి భవానీ శంకర్ రోడ్, వెంకట రత్నం మాస్టార్ వీధి, ఎయిర్టెల్ ఆఫీసు రోడ్, రాఘవనగర్లో కృష్ణాజిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ, గద్దె హేమాన్శు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. జనసేన, బీజేపీలు బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహన్ను, ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఆమె ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ జనసేన, బీజేపీ, టీడీపీ కూటమి వైపే రాష్ట్ర ప్రజలు ఉన్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీలందరికి సంక్షేమం అందించే విధంగా పథకాలు ఉన్నాయన్నారు. 50 ఏళ్ళకే ఫించన్లు ఇవ్వడం దగ్గర నుంచి మహాశక్తి పేరుతో మహిళలను మరింత శక్తివంతులను చేసే పథకాలు పొందుపరిచారన్నారు. తల్లికి వందనం పేరుతో కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మంది పిల్లలకు ఏడాదికి రూ.15వేలు ఇస్తారన్నారు. ఒక కుటుంబంలో ఇద్దరు విద్యార్థులు ఉంటే రూ.30 వేలు, ముగ్గురు విద్యార్థులు ఉంటే రూ.45 వేల రూపాయలను తల్లి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం వల్ల మహిళలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కుటుంబంలో ఒక మగ పిల్లవాడు, అడ పిల్ల ఉ %శీ%టే మగ పిల్ల వాడిని స్కూల్కు పంపి, ఆడ పిల్లను ఇంట్లోనే ఉంచడం



లేదా పనికి పంపుతారని, కాని చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన ఈ పథకం వల్ల ఇద్దరినీ స్కూల్కు పంపుతారని చెప్పారు. దీనివల్ల మహిళా అక్షరాస్యత కూడా పెరుగుతుందని అనురాధ చెప్పారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్నదే చంద్రబాబునాయుడు ఉద్దేశ్యమని చెప్పారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకూ రూ.1500లు ఇస్తామని చెప్పారు. ద్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేసి మహిళల్లో స్కిల్స్ను పెంచడంతో పాటుగా వారి ఉత్పత్తులను ఢిల్లీకి తీసుకువెళ్ళిన ఘనత చంద్రబాబునాయుడిదేనని చెప్పారు. సామాన్య మధ్య తరగతి మహిళలు కూడా చంద్రబాబునాయుడు వల్లనే ఇప్పుడు ఇంజనీరింగ్ చదువుతున్నారంటే ఆయన హాయంలో ఏర్పాటు చేసిన ఇంజనీరింగ్ కళాశాల వల్లనేన ని చెప్పారు. మహిళలకు సాధికరత, రక్షణపై చంద్రబాబునాయుడు దృష్టి పెట్టారని అన్నారు. బీజేపీ. జనసేన, టీడీపీ కూటమికి ఓట్లు వేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్నుపాటి కాంతిశ్రీ గాంధీ, డివిజన్ అధ్యక్షులు దేవేంద్ర, అన్నాబత్తుల శ్రీదేవి, బావి, చిలకలపూడి నరసింహా, మండవ బుజ్జి, మొటవర్తి వరలక్ష్మీ, భవానీ తదితరులు ఉన్నారు.



# ప్రధాని రోడ్ షో పై ప్రిపరేటివ్ మీటింగ్

### సమావేశంలో పాల్గొన్న కేశినేని శివనాథ్

మంగళగిరి,మేజర్ న్యూస్:ఈ నెల 8న విజయవాడలో జరగనున్న ప్రధాని నరేంద్ర మోదీ రోడ్ షో కార్యక్రమంపై మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ,జనసేన,బీజేపీ నేతలు ప్రిపరేటివ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి



విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైన బీజేపీ సీనియర్ నేత, బీజేపీ రాష్ట్ర ఎన్నికల వ్యవహారాల ఇంచార్జి సిద్దార్ద్ నాధ్ సింగ్ ను కేశినేని శివనాథ్ కలిసి పూల బొకే అందజేశారు. ఈ సమావేశంలో విజయవాడలో ఈ నెల 8 న జరగనున్న ప్రధాని రోడ్ షో ఏర్పాట్లు, జన సమీకరణ తదితర అంశాలపై మూడు పార్టీల నేతలు చర్చించారు.ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా ఎన్డీయే కూటమి నాయకులతో కలిసి ప్రధానమంత్రి మోదీ రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేస్తానని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, కొనకళ్ల నారాయణ, , యార్లగడ్డ వెంకట్రావు, జనసేన పార్టీ నేతలు పుసుపులేటి హరి ప్రసాద్, తుమ్మల రామస్వామి, యర్రనాగుల శ్రీనివాసరావు, కోన తాతా రావు, నల్లి గోవిందరెడ్డి, తాతంశెట్టి నాగేంద్ర, బండ్రెడ్డి రామకృష్ణ, అమ్మిశెట్టి వాసు, బీజేపీ నేతలు సుజనా చౌదరి, అడ్డూరి శ్రీరామ్, శ్రీనివాసరాజు, చంద్రశేఖర్, సూర్య నారాయణ, సిద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.



# పోస్టల్ బ్యాలెట్లపై పిల్లిమొగ్గలు వేస్తున్న జగన్

### 15వ డివిజన్ ప్రచారంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్

విజయవాడ తూర్పు ,మేజర్ న్యూస్:ఉద్యోగస్తులంతా జగన్కు వ్యతిరేకంగా ఉన్న నేపధ్యంలో వారికి పోస్టల్ బ్యాలెట్ ఓటు కల్పించకుండా ఏవిధంగా వారిని తప్పించాలా అని జగన్ అనేక రకాలుగా పిల్లిమొగ్గలు వేస్తున్నారని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు.గురువారం సాయంత్రం 15వ డివిజన్ స్క్రూ బ్రిడ్జి వద్ద స్వర్గీయ వంగవీటి మోహనరంగా పార్క్ వద్ద నుంచి గద్దె రామమోహన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



ఈ సందర్భంగా గద్దె రామమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఓటు కల్పించేందుకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషితో జగన్ ఉద్యోగల వ్యతిరేకత అనే చక్రబంధంలో చిక్కుకున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగలకు జగన్ చేసిన మోసంతో వారు ఓడిస్తారనే భయంతో జగన్ వణికిపోతున్నారన్నారు. తమ ప్రచారంలో మహిళలు వచ్చి జగన్ ను ఓడించి త్వరగా పంపించేయాలని లేకపోతే తాము బతకలేమంటూ చెబుతున్నారన్నారు. 8వ తేదీన విజయవాడలో ప్రధాని మోడీ రోడ్ షో చేయనున్నారని, చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేందుకు, పవన్ కళ్యాణ్ను ఉన్నత స్థానంలో పెట్టి రాష్ట్రంలో మంచి పాలన తెచ్చేందుకు విజయవాడకు వస్తున్నట్లుగా ప్రధాని మోడీనే ప్రకటించారన్నారు. విజయవాడలో మోడీ పర్యటనకు ప్రజలు పెద్దఎత్తున హాజరై జయప్రదం చేయాలన్నారు. జగన్ పనిఅయిపోయిందని ఇక మిగిలింది 10 రోజులేనని గుర్తుంచుకోవాలన్నారు.జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ జగన్ 5 సంవత్సరాల పాలన ఫెయిల్ అయిందని, వైకాపా నాయకులు జగన్ ఇచ్చే మ్యానిఫెస్టోకోసం ఎదురు చూస్తే అది కూడా తుస్సమందన్నారు. కూటమి మ్యానిఫెస్టో చూస్తే అన్ని వర్గాల వారికి మంచి జరుగుతుందన్నారు. మోడీ 8వ తేదీన వచ్చి చంద్రబాబును ముఖ్యమంత్రి చేసి రాష్ట్రాన్ని బాగుచేస్తానని చెబుతున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులతో వైసిపి నాయకులకు నీరసాలు వచ్చాయని, ఓటమి భయంతో కనీసం ప్రచారాలు కూడా చేయలేక భయపడుతున్నారన్నారు. జగన్కు ఓటమి తప్పదని తెలిసిపోయిందని, చేసిన తప్పులకు ఎన్ని సంవత్సరాలు జైల్లో ఉండాల్సి వస్తుందో అని ఆలోచనతో జగన్ ప్రసంగాల్లో వెర్రికేకలు వేస్తున్నారన్నారు. గద్దె రామమోహన్ తూర్పులో 50 వేల మెజార్టీతో గెలవబోతున్నారని, అలాగే ఎం.పిగా కేశినేని చిన్ని గెలుస్తారని అన్నారు.బి.జె.పి నాయకులు పోతంశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో ప్రజలకు అభివృద్ధి దొరకడం లేదని, సంక్షేమం, వైద్యం కూడా అందటం లేదన్నారు. జగన్ ప్రభుత్వంలో ప్రజలకు కనీసం న్యాయం కూడా



దొరకడం లేదన్నారు. తూర్పు గద్దె రామమోహన్ గెలుపు ఎప్పుడో ఖాయమైందన్నారు.

ఈ కార్యక్రమంలో బొప్పన భవకుమార్, చిప్పాడ నాగేశ్వరరావు, గాదిరెడ్డి అమ్ములు, పఠాన్ హయాత్ ఖాన్, చిన్నం ఈశ్వరరావు, రాయపురెడ్డి శ్రీనివాసరావు, తోట లక్ష్మీ ప్రసన్న, మొమహ్మద్ గౌస్, దేవభక్తుల సుబ్రమణ్యం, ఎక్కడి ప్రభావతి, సింగంశెట్టి రమేష్, హేమ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ కిచ్చిన ఒక్క చాన్స్ అయిపోయింది-గద్దె అనురాధ

విజయవాడ,మేజర్ న్యూస్:జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల ప్రచారంలో తనకు ఒక్క చాన్స్ ఇవ్వాలని మాత్రమే ప్రజలను కోరారని, జగన్ పాలన చూస్తే ప్రజలు తిరిగి ఓట్లు వేయరని ఆయన ముందుగానే తెలుసుకున్నారని, అందువల్లే ఒక్క చాన్స్ అడిగారని, జగన్కు ప్రజలిచ్చిన ఒక్క చాన్స్ అయిపోయిందని, ఇక ఓడించి ఇంటికి పంపడమే మిగిలి ఉందని జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సాయంత్రం కృష్ణలంక 21వ డివిజన్ కల్పనా ప్రింటర్ రోడ్ చివర రణదీర్ నగర్ కరకట్ట ప్రాంతంలో జనసేన, బి.జె.పి బలపరచిన తెదేపా అభ్యర్థులు గద్దె రామమోహన్, కేశినేని చిన్నిల విజయాన్ని కాంక్షిస్తూ గద్దె అనురాధ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనసేన, బి.జె.పి సహకారంతో తూర్పు నియోజకవర్గం గడ్డపై మరొక్కసారి తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. ఎన్నికల అనంతరం అతి తక్కువ రోజుల్లోనే నియోజకవర్గంలో పేదల కోసం అన్నా క్యాంటీన్లు పునరుద్ధరించడం జరుగుతుందన్నారు. తూర్పు ఎమ్మెల్యేగా గద్దె రామమోహన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేగా గద్దె రామమోహన్, ఎం.పిగా కేశినేని చిన్నిలను గెలిపించాలన్నారు. డివిజన్లో ప్రధానంగా పేద ప్రజలకు సంబంధించి ఇళ్ళు, ఇళ్ళ పట్టాల సమస్య ఉందని స్థానికులు అనురాధ దృష్టికి తీసుకువచ్చారు. గద్దె రామమోహన్ ను గెలిపించి సమస్యలు పరిష్కరించుకోవాలని, వై.సి.పికి ఓటు వేస్తే దుర్వినియోగం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వేమలపల్లి రంగారావు, గొరిపర్తి నామేశ్వరరావు, పోతిరెడ్డి అనిత, వడ్లమూడి రమేష్ నాయుడు, వీరబాబు, వల్లూరు మధు, కేశనం భావన్నారాయణ, శ్రీదేవి, వీరబాబు, రాజమహంతి రమాదేవి పాల్గొన్నారు.



### నవ్యాంధ్ర భావితరం భవిష్యత్తు, పారిశ్రామికీకరణ, యువతకు ఉపాధి కోసం

# ఎన్డీయే ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ ను గెలిపించుకుందాం

### గడపగడపకు ప్రజాగళంలో యార్లగడ్డ జ్ఞానేశ్వరి పిలుపు

హనుమాన్ జంక్షన్, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తునందున ప్రజలను చైతన్యవంతం చేసేందుకు గన్నవరం నియోజకవర్గ ఎన్డీయే కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు సతీమణి శ్రీమతి యార్లగడ్డ జ్ఞానేశ్వరి, జనసేన గన్నవరం నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, బాపులపాడు టౌన్ టి.డి.పి అద్యక్షులు అట్లూరి శ్రీనివాసరావు, ఇతర ముఖ్య నాయకులతో కలసి గురువారం సాయంత్రం గడపగడపకు ప్రజాగళం పేరుతో బాపులపాడు గ్రామంలోని ఇందిరానగర్, బీసీ కాలనీ వద్ద నుండి ప్రారంభించి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ జంక్షన్, బాపులపాడు మండల టి.డి.పి - జనసేన - బి.జె.పి కి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఈ సందర్భంగా యార్లగడ్డ జ్ఞానేశ్వరి మాట్లాడుతూ ఫార్ములా - పి4 నారా చంద్రబాబునాయుడు గారి వినూత్న ప్రణాళిక అని రాబోయే ఎన్డీయే



ప్రభుత్వంలో పేద ప్రజల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా పూర్ టు రిచ్ పథకాన్ని అమలు చేసి ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. ఫార్ములా పి4 అనగా పబ్లిక్, ప్రయివేట్, పీపుల్, పార్టనర్షిప్ అని దీనినే పి4 అని



చంద్రన్న సరికొత్త సమ్మిళిత అభివృద్ధి సూత్రం అని తెలిపారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాజధానిపై నెలకొన్న సందిగ్ధతను తొలగించి దేశంలోని మహా నగరాల జాబితాలోకి రాజధానిని తీసుకెళ్ళి గల సమర్ధవంతమైన నాయకుడు చంద్రబాబునాయుడని అన్నారు.భావితరం భవిష్యత్తు, పారిశ్రామికీకరణ, యువతకు ఉపాధి తదితర ముఖ్యమైన అంశాలమీద నిరంతరం పోరాటం చేయగలగిన నాయకులు యార్లగడ్డ వెంకట్రావు, వల్లభనేని బాలసౌరికి ప్రజలందరూ మద్దతు పలికి సైకిల్ గుర్తుకు, గాజుగ్లాస్ గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, రాష్ట్ర టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరుమామిళ్ల సూర్యం, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి, వేగిరెడ్డి పాపారావు, వీరమాచినేని సత్యప్రసాద్, సుంకర బోస్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు వడ్డి నాగేశ్వరావు, జనసేన పార్టీ టౌన్ అధ్యక్షులు అహ్మద్, కార్యదర్శి గార్లపాటి రాజేశ్వరరావు, వడ్డిల్లి లక్ష్మి, ముత్యాల సువర్ణరాజు, వరి గంజి కిషోర్, చీలి ఆనంద్, పరసా కిట్టు, యలమంచిలి వెంకటేశ్వరరావు, కడవకొల్లు నాగరాజు, తాడిశెట్టి శ్రీనివాసరావు, వెనిగళ్ళ వెంకటేశ్వరావు, షాహీదా, ప్రసన్న, లక్ష్మి, పుష్ప, స్థానిక టి.డి.పి నాయకులు , గుమ్మడి శేషగిరిరావు, పొట్లూరి ఫణి, బోయపాటి ప్రసాద, గొట్టాపు వాసు, కొల్లి బుజ్జి, చెరుకూరి హరికృష్ణ, కొండ జ్యోతి, జనసేన నాయకులు పవన్, అర్జున్, సమీర్, భార్గవ్, అశోక్, జయరాణి పాల్గొన్నారు.



# అవినీతి, అరాచక పాలన సాగిస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలి

## -కేశినేని వెంకట్

## ెండ్డి గూడెం గ్రామంలో ఎన్నికల ప్రచారం

మైలవరర, మేజర్ న్యూస్: ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి ఎవరికి ఏ ఛాన్స్ లేకుండా రాష్ట్రాన్ని సర్వనాశం చేశాడు. జగన్ ఐదేళ్ల పాలనలో అత్యధికంగా యువతే నష్టపోయింది. చంద్రబాబు ముఖ్యమంత్రి గా వున్న సమయంలో ఎపి జాబ్ కి క్యాపిటల్ గా వుంటే...జగన్ పాలన గంజాయికి రాజధానిగా మారింది. అవినీతి, అరాచక పాలన సాగిస్తూ రాష్ట్రాన్ని దోచుకుతింటున్న జగన్ ప్రభుత్వాన్ని మే 13వ తేదీ జరగబోయే ఎన్నికల్లో ఇంటికి సాగనంపాలని కేశినేని వెంకట్ అన్నారు.

బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్, టిడిపి మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ కేశినేని శివనాథ్ తనయుడు కేశినేని వెంకట్, మైలవరం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్ తో కలిసి గురువారం మైలవరం నియోజకవర్గం రెడ్డిగూడెం గ్రామంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రిగా చంద్రబాబు అధికారంలోకి రాగానే అమలు చేయబోయే సంక్షేమ పథకాలు, చేపట్టబోయే అభివృద్ధి



కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా కేశినేని వెంకట్



మాట్లాడుతూ ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చాక యువతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. చంద్రబాబు నాయకత్వంలో అన్ని వర్గాలకు సముచిత స్థానం ఉంటుందన్నారు. ఎన్నికల్లో రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి ఎంపి అభ్యర్థిగా కేశినేని శివనాథ్ ను, ఎమ్మెల్యే అభ్యర్థిగా వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.





## టీడీపీ లోకి ఉంగుటూరు

# గ్రామ సర్పంచ్ కాటూరి వరప్రసాద్

హనుమాన్ జంక్షన్ (ఉంగుటూరు), మే 2, మేజర్ న్యూస్ : సొంత గ్రామంలో గన్నవరం మాజీ ఎమ్మెల్యే వంశీకి షాక్ ఇచ్చారు గ్రామ సర్పంచ్. ఉంగుటూరు గ్రామ సర్పంచ్ కాటూరి వరప్రసాద్ గురువారం సాయంత్రం తన అనుచరగణంతో గన్నవరం కుటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు, బందరు ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, మాజీ ఎమ్యెల్యే ముద్రబోయిన వేంకటేశ్వరరావు ల సమక్షంలో గురువారం తెలుగుదేశం పార్టీలో చేరారు. సర్పంచ్ కి బాలసౌరి టీడీపీ కండువాకప్పారు. యార్లగడ్డ వెంకట్రావు గారి గెలుపు కోసం అహర్నిశలు శ్రమిస్తాను అని వరప్రసాద్ ఈసందర్భంగా అన్నారు. వరప్రసాద్ చేరికతో ఉంగుటూరు టీడీపీలో జోష్ పెంచింది. మాజీ జెడ్పిటిసి యలవర్తి రాజు టీడీపీ గూటికి చేరారు.

# పేద ప్రజల ఆస్తులు దోచుకోవటానికే ల్యాండ్ టైటిల్ యాక్ట్

-టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)
-జగ్గయ్యపేట మండలంలో విస్తృత పర్యటన
-బండిపాలెం, గుండబోయిన పాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారం
-నల్లచట్టం రద్దుపైనే చంద్రబాబు రెండో సంతకం
-వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తాం
-ఇబ్బంది పెట్టిన అధికారులకు రెడ్ బుక్ సమాధానం
-అధికారంలోకి రాగానే కేసులు ఎత్తివేత
-జూన్ 4న రాబోతున్న ఐదేళ్లుగా వేచిచూస్తున్న ఉదయం
-రెండేళ్లలో అమరావతి రాజధాని నిర్మాణం
-బాబునాయకత్వంలో పోలవరం నిర్మాణం రాష్ట్రం సస్యశ్యామలం
-చంద్రబాబు అంటే అభివృద్ధి, సంక్షేమమే కాదు రాష్ట్ర భవిష్యత్తు
-మెగా డీఎస్సీ పైనే బాబు తొలి సంతకం

జగ్గయ్యపేట : జగన్ ఇప్పటి వరకు రాష్ట్రాన్ని దోచుకున్నాడు. ఇప్పుడు మరో దోపిడికి తెరలేపాడు. ప్రజల స్థలాలు, రైతుల పొలాలపై కన్నేశాడు. అందుకే ల్యాండ్ యాక్ట్ టైటిల్ చట్టం తీసుకువచ్చాడు. ఈ చట్టాన్ని అడ్డుపెట్టుకుని కనిపించిన స్థలాన్ని, పోలాన్ని హస్తగతం చేసుకుని ఆ భూయాజమానులను బికారులను చేస్తాడు. అందుకే చంద్రబాబు అధికారంలోకి రాగానే సైకో జగన్ తీసుకువచ్చిన నల్లచట్టంపై రెండో సంతకం చేసి ల్యాండ్ టైటిల్ యాక్ట్ చట్టాన్ని రద్దు చేస్తారని బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ తెలియజేశారు. జగ్గయ్యపేట మండలం



బండిపాలెం,గుండబోయిన పాలెం, పోచంపల్లి గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ ప్రచారంలో ఎన్టీఆర్ జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్, జగ్గయ్యపేట టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరామ్ రాజగోపాల్



తాతయ్య తో పాటు కేశినేని శివనాథ్ పాల్గొన్నారు. తెలుగుదేశంపార్టీ స్థాపించిన నాటి నుంచి బండిపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీకి తిరుగులేదు. ఇప్పటి వరకు జరిగిన తొమ్మిది అసెంబ్లీ ఎన్నికల్లో బండిపాలెం గ్రామంలో తెలుగుదేశంకి కంచుకోటగా నిలబడి మెజార్టీ అందించింది. ఎన్నికల చైతన్య రథం పై ప్రచారానికి వచ్చిన నేతలకి ఘన స్వాగతం పలికారు. బండిపాలెం గ్రామ వీధుల్లో పసుపుజెండాలు రెపరెపలాడాయి. సైకో పోవాలి బాబు రావాలి. జాబు కావాలంటే బాబు రావాలంటూ నినాదాలు చేశారు. గ్రామపర్యటనలో అడుగడుగునా మహిళలకు హారతులిచ్చారు. పర్యటనలో భాగంగా ఆంజనేయస్వామి సెంటర్ లో నాయకులు ప్రసంగించారు.

ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రైతులకు సాగునీరు తాగునీరు కూడా వైసిపి ప్రభుత్వం అందించలేకపోయింది. వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం మోటర్లు రిపేర్లు వస్తే ఆ సమస్యను పట్టించుకోకుండా ప్రజలను ఇబ్బంది పెట్టారు. ఈ ఐదేళ్లలో వైసిపి ఎమ్మెల్యేలకు ప్రజల తాగునీటి సాగునీటి సమస్యలు కనపడ లేదా అంటూ ప్రశ్నించారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే మొదటి రెండు నెలల్లోనే రఘురామ్, రాజగోపాల్ తాతయ్య తో కలిసి ఈ సమస్యను పరిష్కరిస్తానని ప్రకటించారు. ఈ గ్రామ ప్రజలను వైసిపి నాయకులు ఎన్నో ఇబ్బందులు పెట్టారు. మనందరం ఎదురుచూసే ఉదయం జూన్ 4వ తేదీన ఉదయించబోతుంది. అధికారంలో రాగానే అక్రమంగా పెట్టిన కేసులన్నీ చంద్రబాబు ఎత్తివేస్తారని తెలిపారు. ఇక మనల్ని ఇబ్బంది పెట్టిన అధికారుల పేర్లు యువనేత లోకేష్ రెడ్ బుక్ లో నోట్ చేసుకున్నాడు. వాళ్లందరికీ సమాధానం ఖచ్చితంగా చెబుతాడన్నారు.

ఐదేళ్లుగా ఆగిపోయిన రాజధాని అమరావతి నిర్మాణం రెండేళ్లలో పూర్తి చేస్తారని చెప్పారు. పోలవరం పూర్తి చేసి ఆంధ్రప్రదేశ్ ను సస్యశ్యామలం చేయటంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో చంద్రబాబు నడిపిస్తారన్నారు. నిరాశతో వున్న నిరుద్యోగుల్లో భవిష్యత్తు పై నమ్మకం కలిగించేందుకు మెగా డీఎస్సీపైనే తొలి సంతకం చంద్రబాబు పెట్టనున్నారని ప్రకటించారు. అనంతరం రాజగోపాల్ తాతాయ్య మాట్లాడుతూ చంద్రబాబు హయంలో బండిపాలెం గ్రామంలో అభివృద్ధి జరిగిందన్నారు. డ్రింకింగ్ సమస్య తీర్చటంతోపాటు, రోడ్లు వేయించామన్నారు. అలాగే బిసి, ఎస్సీ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం చేశామని గుర్తు చేశారు. చంద్రబాబు అంటే అభివృద్ధి, జగన్ అంటే విధ్వంసం అని చెప్పారు. పెళ్లికానుకలు కావాలన్నా, చంద్రన్న బీమా రావాలన్నా, పేద విద్యార్ధులు విదేశాలలో చదవటానికి అంబేడ్కర్ విదేశీ విద్యా కానుక కావాలన్నా చంద్రబాబు రావాలన్నారు. అలాగే ఎన్టీఆర్ జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ ల్యాండ్ టైటిల్ యాక్ట్ ఇప్పటికే అమల్లోకి వచ్చింది. ఈ సారి జగన్ అధికారంలోవస్తే ఎవరి భూములు మిగలవన్నారు. కాబట్టి అభివృద్ధి కాంక్షించే మీరందరూ భారీ మెజార్టీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల్ని గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండలపార్టీ అధ్యక్షుడు కట్టా వెంకటనరసింహారావు, జనసేన పార్టీ నియోజకవర్గ బాడిత మురళికృష్ణ, గ్రామ స్పరంచ్ నెమలి ఎలిశమ్మ, తెలుగుదేశం సీనియర్ నాయకులు అడుసుమిల్లి ప్రభాకర్,, అడుసుమిల్లి పిచ్చయ్య, దాసరిగడ్డ జనార్ధన్, వడ్డెంపూడి కృష్ణయ్య, బాలినీడు అప్పారావు,గుండబోయిన పాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లజలా పూర్ణచంద్రరావు, నల్లజలా రామారావు, పోచంపల్లి గ్రామం రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

